Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 81 విశాఖపట్నం, 03 జనవరి 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఏయూలో బోధనా వ్యవస్థ పటిష్టంగా ఉంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయంల పటిష్టమైన బోధన వ్యవస్థను కలిగి ఉందని బంగ్లాదేశ్ డిప్యూటి హై కమీషనర్ (చెన్నయ్) షెల్లీ సలిహీన్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన ఏయూను సందర్శించి అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా షెల్లీ మాట్లాడుతూ కోవిడ్ తరువాత డిస్టెన్స్ లెర్నింగ్‌పై ప్రజలకు ఆసక్తి పెరిగిందన్నారు. స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగంలో ఏయూ మంచి ప్రగతిని చూపుతోందన్నారు. తాను ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డిని కలవడం జరిగిందన్నారు. విజనరీ లీడర్‌గా ముఖ్యమంత్రి నిలుస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి విద్య రంగంపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఏయూలో బంగ్లాదేశ్ విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించడం పట్ల

(మిగతా 2లో)

## భారతిదాసన్ 38వ స్నాతకోత్సవంలో మోదీ



**విజయవాడ, (పీఐబీ):** తమిళనాడులోని తిరుచిరాపల్లిలో భారతిదాసన్ విశ్వవిద్యాలయం యొక్క 38 వ స్నాతకోత్సవంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ప్రసంగించారు. విశ్వవిద్యాలయంలో ప్రతిభావంతులు అయిన విద్యార్థుల కు పురస్కారాలను కూడా ఆయన ప్రదానం చేశారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, భారతిదాసన్ విశ్వవిద్యాలయం యొక్క 38 వ స్నాతకోత్సవం క్రొత్త సంవత్సరం అయిన 2024 లో తాను పాలుపంచుకొంటున్న ఒకటో సార్వజనిక సమావేశం అయినందువల్ల అది ఎంతో విశిష్టమైంది గా ఉందని వ్యాఖ్యానించారు. సుందరమైన తమిళ నాడు రాష్ట్రంలో, మరి ఈ రాష్ట్రం యొక్క యువతీ యువకుల మధ్య కు తాను రావడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. భారతిదాసన్ విశ్వవిద్యాలయం లో పట్టభద్రులు అవుతున్న విద్యార్థుల కు, వారి గురువుల కు మరియు వారి తల్లితండ్రుల కు హృదయ పూర్వక అభినందనల ను ప్రధాన మంత్రి తెలియజేస్తూ, ఈ కార్యక్రమం లో పాల్గొంటున్న ఒకటో ప్రధాన మంత్రి తాను కావడం తనకు సంతృప్తి గా ఉందన్నారు.

ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి అంటే సాధారణం గా చట్టపరమైన ప్రక్రియ ను అనుసరించడం జరుగుతుంది మరి క్రమంగా క్రొత్త కళాశాలల ను ఆ విశ్వవిద్యాలయాని కి అనుబంధం చేయడం పరిపాటి ఆ విధం గా విశ్వవిద్యాలయం వృద్ధి చెందుతుంది, అయితే భారతిదాసన్ విశ్వవిద్యా లయాన్ని ఏర్పాటు చేయడం కోసం మరియు అనేక రంగాల లో ప్రభావాన్ని ఆ విశ్వవిద్యాలయం ప్రసరించడం కోసం- అప్పటికే నడుస్తున్న అనేక ప్రఖ్యాత కళాశాలల ను ఒక చోటు కు చేర్చడం జరిగింది అని ప్రధాన మంత్రి అన్నారు.

“మన దేశ ప్రజలు మరియు మన దేశ నాగరకత ఎల్లవేళ ల జ్ఞానం కేంద్ర బిందువు

(మిగతా 2లో)

## దేవరపల్లి హైవేపై కార్లు ఢీ

### చిన్నారి సహా ముగ్గురి మృతి



**దేవరపల్లి:** తూర్పు గోదావరి జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దేవరపల్లి మండల పరిధిలోని బంధపురం వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. కారు టైరు పేలి డివైడర్ అవతలి వైపు వెళ్తోన్న మరో కారును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు, ఒక చిన్నారి అక్కడికక్కడే ప్రాణాలు

(మిగతా 2లో)

## వైసీపీకి రాజీనామా చేసిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు




విలేఖరులతో దాడి రత్నాకర్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు పార్టీకి రాజీనామా చేశారు. ఆయనతో పాటు అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిశీలకుడు దాడి రత్నాకర్, వైసిపి నేత దాడి జయవీర్ పార్టీకి రాజీనామా చేసినట్టు ప్రకటించారు. తాము పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, పార్టీ నేతలు విజయ్ సాయి రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి కూడా తెలిపినట్టు వారు వివరించారు మంగళవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న డివిఆర్ క్యాంప్ కార్యాలయంలో

(మిగతా 2లో)

## ‘రా.. కదలిరా’ అంటున్న టీడీపీ..
### భారీ బహిరంగ సభలకు చంద్రబాబు ప్రణాళిక



ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం వేగవంతం చేసింది. వచ్చే ఎన్నికల కోసం ఆపార్టీ అధినేత చంద్రబాబునాయుడు క్యాంపెయిన్ ప్రారంభించనున్నారు. ఎన్నికలకు గడువు దగ్గరపడుతుండటంతో ప్రజల్లోకి వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామంటున్నారు తెలుగుదేశం పార్టీ నేతలు. దీనికోసం భారీ బహిరంగ సభలు నిర్వహించాలని పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసింది. జనవరి 5 నుంచి 29 వరకూ మొత్తం 25 పార్లమెంట్? నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు. ఈ బహిరంగ సభల్లో చంద్రబాబు పాల్గొననున్నారు. ఈనెల 18 మినహా మిగిలిన అన్ని రోజుల్లో సభలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించారు. ప్రతి రోజూ రెండు సభలు జరగనున్నాయి. అయితే ఈ సభలకు రా.. కదలిరా అనే పేరు పెట్టారు టీడీపీ నాయకులు. ఇదే పేరుతోనే అన్ని సభలు నిర్వహిస్తామంటున్నారు. ప్రతి సభలో చంద్రబాబు ఆధ్వర్యంలో జరుగనున్నాయి. ఈ బహిరంగ సభలకు కొన్ని చోట్ల పవన్ కళ్యాణ్ కూడా పాల్గొనే అవకాశం ఉంది.

**చంద్రబాబు జిల్లాల వారి షెడ్యూల్ ఇదే**

జనవరి 5-కనిగిరి (ఒంగోలు పార్లమెంట్), జనవరి 6-తిరువూరు (విజయవాడ పార్లమెంట్), ఆచంట (నరసాపురం పార్లమెంట్), జవవరి 9-వెంకటగిరి (తిరుపతి పార్లమెంట్), ఆళ్లగడ్డ (నంద్యాల పార్లమెంట్), జనవరి 10-బొబ్బిలి (విజయనగరం పార్లమెంట్),

(మిగతా 2లో)

## జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదవారికి గొప్ప వరం లాంటిదని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున పిలుపునిచ్చారు. ప్రజల చెంతకే వైద్యులు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన వైద్యాన్ని అందించడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేయడం గతంలో ఎన్నడూ లేదని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం జిల్లావ్యాప్తంగా ప్రారంభం కాగా, ప్రారంభోత్సవ కార్యక్రమం ఆనందపురం మండలం వెల్లంకిలో మంగళవారం జరిగింది. భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు మాసాల క్రితం వరకు జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత కార్యక్రమాన్ని 414 వైద్య శిబిరాల ద్వారా నిర్వహించుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, ఇందులో 2లక్షల మందికి పైగా రోగులు వైద్య సదుపాయాలను పొందినట్లు చెప్పారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని ఇంటింటికి వెళ్లి జల్లెడ పట్టి రోగులను గుర్తించడం, వారిని ఆ గ్రామంలో నిర్వహించే వైద్య శిబిరానికి తరలించి, వైద్య పరీక్షలు చేసి, వైద్యంతో పాటు ఉచితంగా మందులు అందించడం దీని ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఆ గ్రామ, పి.హెచ్.సి పరిధిలో వైద్యం కాని రోగులను ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు పంపి, వారికి అవసరమైన వైద్యాన్ని అందించి, సురక్షితంగా ఇంటికి పంపడం జరుగుతుందని అన్నారు.

**జీవన భృతి కోల్పోయే రోగులకు ఆరోగ్య ఆసరా**

కార్పొరేట్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు చేయించు కొని, ఇంటివద్దనే విశ్రాంతి తీసుకునే రోగులు 10 రోజుల వరకు జీవన భృతి కోల్పోతారనే ఉద్దేశ్యంతో ఆరోగ్య ఆసరా పేరుతో వారి భృతి కోసం రూ.2,250/-లను ప్రభుత్వమే చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

వైద్య రంగంలో విప్లవాత్మక

(మిగతా 2లో)

## బాల్య వివాహాల నివారణపై ఆర్డీఓ సమావేశం



**పార్వతీపురం/కురుపాం, (విశాఖ సమాచారమ్):** బాల్య వివాహాల నివారణకు పనిచేయాలని పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం లావణ్య అన్నారు. మంగళవారం కురుపాం తహశీల్దార్ కార్యాలయంలో బాల్య వివాహాలు నివారణకై మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం శిక్షణా కార్యక్రమం జిల్లా బాలల సంరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహించింది. రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడానికి గల కారణాలు, చిన్న వయసులో బాలికలకు పెళ్లి చేస్తే కలిగే నష్టాలు, అనర్ధాలను గ్రామంలో విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినట్లయితే ఎం. ఆర్ ఓ లు బైండ్ ఓవర్ లెటర్ తీసుకోవాలని తెలిపారు. డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని విద్యా శాఖ, ఐసిడిఎస్ కలిసికట్టుగా పనిచేసే ఆ పిల్లలను మరల స్కూలుకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ కు బాల్య వివాహాలు సమాచారాన్ని, నివేదికను ఎప్పటికప్పుడు నివేదించాలని చెప్పారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి ఎం ఎన్.రాణి మాట్లాడుతూ ప్రభుత్వం బాల్య వివాహాలు నివారణ కొరకు జీవో ఎంఎస్ నెంబర్ 31 తీసుకొచ్చిందని ఈ జి వొ ప్రకారం మండల స్థాయి బాల్య వివాహ నిరోధక అధికారులు అయిన తాసిల్దార్, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి , మండల విద్యాధికారి ,చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కలిసికట్టుగా పనిచేసే బాల్యవివాహాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాల జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మన్యం జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 31 గురించి క్లుప్తంగా వివరించారు. ఈ క్రింది అధికారులు బాల్య వివాహ నిరోధక అధికారులను నియమించింది. జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్, డివిజనల్ స్థాయిలో సబ్ కలెక్టర్/ ఆర్డీవో

(మిగతా 2లో)



## అంగన్వాడీలకు సీరియస్ వార్నింగ్

**ఆంధ్రప్రదేశ్:** ఏపీలో అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె మరింత ఉధృతంగా మారింది. తమ సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో గత 22 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సమ్మెతో రాష్ట్రంలో దాదాపు 30 లక్షల మంది చిన్నారులు గర్భిణులు,

(మిగతా 2లో)

## జపాన్‌లో 155 భూకంపాలు.. 24కు చేరిన మృతుల సంఖ్య



జపాన్ భూకంపంలో కీలక విషయాలు మెల్లగా వెల్లడవుతున్నాయి. ఒక్క ఈ దేశంలో

(మిగతా 2లో)



# గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగులు పంపిణీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గ్రీన్ క్లబ్ 9 వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక రింగ్ రోడ్ ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఉన్న లక్ష్మీ గణపతి ఆలయంలో గ్రీన్ క్లబ్ సభ్యులకు జ్యూట్ సంచులు పంపిణీ చేశారు. అలాగే బెల్లం వర్తకులు కర్రీ సన్యాసి నాయుడు చేతుల మీదుగా సంచులు అందజేయడం తో పాటు గ్రీన్ క్లబ్ డైరీ కూడా ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకుడు పర్యావరణ ప్రియుడు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాట్లాడుతూ దేశం ప్రపంచం క్షేమంగా సామరస్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

**పంచాంగం**

బుధవారం 03-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : బ. సప్తమి సా. 04.35
నక్షత్రం : ఉత్తర ప. 12.29
వర్జ్యం : రా. 09.42 ల 11.28

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఏయూలో బోధనా వ్యవస్థ పటిష్టంగా ఉంది

సంతోషం వ్యక్తం చేశారు. భారత్, బంగ్లాదేశ్ దేశాలకు సంబంధించిన సంయుక్త సవాళ్లపై పనిచేసే దిశగా కృషి జరగాలన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమత వివరించారు. ఏయూలో వెయ్యిమందికి పైగా విదేశీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యశిస్తున్నారన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి కల్పన చేసే దిశగా కరికులం రూపకల్పన చేసి అందిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో విదేశీవిద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య కె.శ్రీనివాస రావు, అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస రావు, ఓఎస్డి ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహా రావు, వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ, వై.రాజేంద్ర ప్రసాద్, జి.శశిభూషణ రావు, పాలక మండలి సభ్యులు ఆచార్య దుర్గా రాణి, ఆచార్య పి.సునీత, దూరవిద్య సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్సిటీ తరపున బంగ్లాదేశ్ డిప్యూటి హై కమీషనర్‌ని సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

### భారతిదాసన్ 38వ స్నాతకోత్సవంలో మోదీ

గా విస్తరించడం జరిగింది" అని ప్రధాన మంత్రి అన్నారు. నాలంద మరియు తక్షశిల వంటి ప్రాచీన విశ్వవిద్యాలయాల ను గురించి ఆయన ఈ సందర్భం లో ప్రస్తావించారు. కాంచీపురం, గంగైకొండ చోళపురం మరియు మదురై లను గురించి కూడా ఆయన ప్రస్తావించి, అవి గొప్ప గొప్ప విశ్వవిద్యాలయాల కు నిలయం అయ్యాయి, ప్రపంచవ్యాప్తం గా విద్యార్థులు తరచు గా అక్కడ కు వచ్చే వారు అన్నారు.

స్నాతకోత్సవాన్ని నిర్వహించడం అనేది ప్రాచీన భావన అని ప్రధాన మంత్రి చెప్తూ, తమిళ్ సంగమాన్ని గురించిన ఉదాహరణ ను ఇచ్చారుబీ తమిళ్ సంగమం లో కవులు మరియు మేధావులు విశ్లేషణ కోసం ప్రభుత్వాన్ని మరియు సాహిత్యాన్ని సమర్పించారు. దీనితో ఆయా రచనల కు ఒక విశాల సమాజం గుర్తింపు దక్కేందుకు వీలు ఏర్పడింది అని ప్రధాన మంత్రి అన్నారు. ఇదే తర్కాన్ని విద్య రంగం లో మరియు ఉన్నత విద్య రంగం లో ఈ రోజు కు కూడా ను అవలంబించడం జరుగుతోందని ప్రధాన మంత్రి అన్నారు. "జ్ఞానం యొక్క మహా చారిత్రక సంప్రదాయం లో యువ విద్యార్థులు ఒక భాగం గా ఉన్నారు." అని ఆయన అన్నారు.

దేశ ప్రజల కు దిశ ను చూపెట్టడం లో విశ్వవిద్యాలయాల పాత్ర ను గురించి ప్రధాన మంత్రి చెప్తూ, చైతన్యశీలం అయినటువంటి విశ్వవిద్యాలయాలు ఉన్న కారణం గా దేశ ప్రజలు మరియు నాగరకత ఏ విధం గా హుషారు గా మారినదీ వివరించారు. దేశం దాడి కి గురి అయినప్పుడల్లా ఆ దేశం లో జ్ఞాన వ్యవస్థ ను లక్ష్యం గా చేసుకోవడం జరిగింది అని కూడా ఆయన చెప్పారు. మహాత్మ గాంధీ, పండిత్ శ్రీ మదన్ మోహన్ మాలవీయ మరియు సర్ శ్రీ అన్నామలై చెట్టియార్ లను గురించి ప్రధాన మంత్రి పేర్కొని, వారు 20వ శతాబ్దం మొదట్లోనే విశ్వవిద్యాలయాల ను ఆరంభించారు. ఆ విశ్వవిద్యాలయాలు స్వాతంత్ర్య పోరాటం కాలం లో జ్ఞానాని కి మరియు జాతీయవాదాని కి కేంద్రాలు గా మారాయి అని తెలిపారు. అదే విధం గా భారతదేశం యొక్క ఉన్నతి కి వెనుక ముఖ్య పాత్ర ను పోషించిన అంశాల లో భారతదేశం విశ్వవిద్యాలయాల వృద్ధి కూడా ఒక అంశం అని ప్రధాన మంత్రి అన్నారు. ఆర్థిక వృద్ధి లో భారతదేశం రికార్డుల ను నెలకొల్పడాన్ని గురించి, భారతదేశం ప్రపంచం లో అత్యంత వేగం గా వృద్ధి చెందుతున్న అయిదో ఆర్థిక వ్యవస్థ గా రూపొందడాన్ని గురించి మరియు భారతదేశం లోని విశ్వవిద్యాలయాలు ఇది వరకు ఎన్నడు లేనంత ఎక్కువ సంఖ్య లో గ్లోబల్ ర్యాంకింగు ను చేజిక్కించుకోవడాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించారు.

విద్య యొక్క పరమార్థం ఏమిటి? మరి పండితుల కేసి సమాజం ఏ విధం గా దృష్టి ని సారిస్తుంది అనే విషయాల ను గురించి దీర్ఘం గా ఆలోచన చేయండంటూ యువ విద్యార్థుల ను ప్రధాన మంత్రి కోరారు. మన చుట్టు ప్రక్కల ఉన్న వాతావరణం తో సద్భావన ను కలిగి ఉంటూ మనుగడ ను సాగించడం ఎలా గన్న విషయాన్ని విద్య ఏ విధం గా బోధిస్తుందో తెలిపిన గురుదేవులు శ్రీ రబీంద్రనాథ్ టాగోర్ మాటల ను ప్రధాన మంత్రి ఈ సందర్భం లో ఉదాహరించారు. విద్యార్థులు వారు ఈ రోజు న చేరుకొన్న స్థితి లో యావత్తు సమాజం పోషించినటువంటి ఒక భూమిక ఉందని ఆయన పేర్కొంటూ, వారు తిరిగి సమాజాని కి ఇవ్వవలసింది ఎంతో ఉంది, వారు ఒక ఉత్తమమైనటువంటి సమాజాన్ని మరియు ఒక ఉత్తమమైనటువంటి దేశాన్ని నిర్మించాలి అని ఆయన సూచించారు. "ఒక రకం గా ఇక్కడ గుమికూడిన ప్రతి ఒక్క పట్టభద్రుడు/ ప్రతి ఒక్క పట్టభద్రురాలు 2047 వ సంవత్సరాని కల్లా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని ఆవిష్కరించడానికి వారి వంతు తోడ్పాటు ను అందించవచ్చును." అని ప్రధాన మంత్రి అన్నారు.

దేశ చరిత్ర లో ఇప్పటి నుండి 2047 వ సంవత్సరం వరకు ఉన్న కాలాన్ని అత్యంత ముఖ్యమైన కాలం గా మార్చగలిగిన దక్షత యువజనుల లో ఉందన్న తన విశ్వాసాన్ని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. 'ధైర్యం, సాహసాలు కలిగినటువంటి నూతన ప్రపంచాన్ని మనం కలసికట్టు గా ఏర్పరచుదాం' అనే విశ్వవిద్యాలయం యొక్క ఆదర్శ వాక్యాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఆ కోవ కు చెందిన ప్రపంచాన్ని భారతదేశం లోని యువత ఇప్పటికే రూపొందిస్తున్నారు అని పేర్కొన్నారు. మహమ్మారి కాలం లో టీకామందుల ను తయారు చేయడం లో, చంద్రయాన్ లో, ఇంకా 2014 వ సంవత్సరం లో 4000 లుగా ఉన్న పేటెంట్ ల సంఖ్య ను ప్రస్తుతం దాదాపు గా 50,000 లకు వృద్ధి చెందడం లో భారతదేశం లోని యువజనుల తోడ్పాటు ను గురించి ఆయన వివరించారు. మానవ విజ్ఞాన శాస్త్రాల ను అధ్యయనం చేసిన భారతదేశం యొక్క విద్యార్థులు భారతదేశం గాథ ను ఇది వరకు ఎరుగని విధం గా కళ్ళ కు కడుతున్నారు అని కూడా ఆయన అన్నారు. క్రీడాకారిణుల/ క్రీడాకారుల, సంగీత కారుల, కళాకారుల యొక్క కార్యసాధనల ను గురించి సైతం ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు. "ప్రతి ఒక్క రంగం లోను ఒక క్రొత్త ఆశ తో మీకేసి ప్రతి ఒక్కరు దృష్టి సారిస్తున్నటువంటి ప్రపంచం లోకి మీరు అడుగు పెడుతున్నారు సుమా" అని ఆయన అన్నారు.

"యువత అంటేనే శక్తి అని అర్థం. యువత అంటే వేగం గాను, నేర్పు తోను మరియు విస్తృత స్థాయి లోను పని చేయగలిగినటువంటి దక్షత అని కూడా అర్థం" అని ప్రధాన మంత్రి అన్నారు. విద్యార్థుల తో అంతే వేగం తో, అంతే విస్తృతి తో తులతూగడం కోసం ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల లో పాటుపడుతోందని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. దేశం లో విమానాశ్రయాల ను 74 నుండి సుమారు 150 కి రెట్టింపు చేయడాన్ని గురించి అన్ని ప్రధానమైన ఓడరేవుల లో సరకు హేండిలింగ్ కెపాసిటీ ని రెండింతలు గా చేయడాన్ని గురించిబీ హైవే ల నిర్మాణ వేగాన్ని, హైవేల నిర్మాణ స్థాయి ని రెట్టింపు చేయడాన్ని గురించి 2014 వ సంవత్సరం లో 100 కు లోపు ఉన్న స్టార్ట్-అప్స్ యొక్క సంఖ్య కాస్తా దాదాపు గా ఒక లక్ష కు వృద్ధి చెందడాన్ని గురించి ప్రధాన మంత్రి తెలిపారు. ముఖ్యమైన ఆర్థిక వ్యవస్థ లు గా పేరొందిన దేశాల తో అనేక వ్యాపార ఒప్పందాల ను భారతదేశం కుదుర్చుకోవడం, తద్వారా భారతదేశం యొక్క వస్తువుల కు మరియు సేవల కు సరిక్రొత్త బజారులు అందుబాటు లోకి రావడం సహా యువత కు లెక్కపెట్టలేనన్ని అవకాశాల ను సృష్టిస్తూ ముందుకు పోవడం గురించి కూడా ఆయన మాట్లాడారు. జి-20 వంటి సంస్థల ను బలోపేతం చేయడం లో, జలవాయు పరివర్తన పై పోరాడడం లో, ప్రపంచ సరఫరా వ్యవస్థ లో మరింత పెద్దదైన పాత్ర ను పోషించడం లో, ఇతరేతర ప్రపంచ స్థాయి పరిష్కారాల లో పాలుపంచుకోవలసింది గా భారతదేశాన్ని ఆహ్వానించడం జరుగుతోందని ఆయన అన్నారు. "స్థానిక అంశాల మరియు ప్రపంచ అంశాల ను బట్టి చూస్తే, భారతదేశం లో యువతీ యువకుల కు అనేక విధాలు గా ఇది అత్యుత్తమమైనటువంటి కాలం గా ఉంది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఈ కాలాన్ని వీలైనంత ఎక్కువ గా వినియోగించుకోవలసింది గాను మరియు దేశాన్ని సరిక్రొత్త శిఖరాల కు చేర్చవలసింది గాను విద్యార్థుల కు ఆయన విజ్ఞప్తి చేశారు.

విశ్వవిద్యాలయం యొక్క ప్రయాణం ఈ రోజు తో ముగింపున కు వస్తోంది అని ప్రధాన మంత్రి చెప్తూ, నేర్చుకోవాలన్న ప్రయాణానికి ముగింపు అంటూ ఉండదు అని నొక్కి చెప్పారు. "ఇప్పుడిక జీవనమే మీకు గురువు అవుతుంది" అని ఆయన అన్నారు. నిరంతరం నేర్చుకొంటూ ఉండాలి అనే భావన ను అలవరచుకొని అప్‌లర్నింగ్, రీస్కిలింగ్, అప్‌స్కిలింగ్ లలో ముందస్తు గా చొరవ ను తీసుకోవడం ముఖ్యం అని ఆయన స్పష్టం చేశారు. "శరవేగం గా మారుతున్నటువంటి ప్రపంచం లో, అయితే మీరు మార్పునకు చోదక శక్తి గా ఉండడమో లేదా మార్పు మిమ్ముల ను ముందుకు తీసుకుపోవడమో జరుగుతుంది" అని చెప్తూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో తమిళ నాడు గవర్నరు మరియు భారతిదాసన్ విశ్వద్యాలయం యొక్క చాన్స్ లర్ శ్రీ ఆర్.ఎన్. రవి, తమిళ నాడు యొక్క ముఖ్యమంత్రి ఎమ్.కె. స్టాలిన్, వైస్ చాన్స్ లర్ డాక్టర్ ఎమ్. సెల్వమ్ మరియు ఇంకా ప్రో-చాన్స్ లర్ శ్రీ ఆర్.ఎస్. రాజకణ్ణప్పన్ లు పాలుపంచుకొన్నారు.

### దేవరపల్లి హైవేపై కార్లు ఢీ

కోల్పోయారు. మరో 8 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో అదే మార్గంలో వెళ్తోన్న గోపాలపురం ఎమ్మెల్యే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం దేవరపల్లి, గోపాలపురం, కొవ్వూరు ఆస్పత్రులకు తరలించారు.

### వైసీపీకి రాజీనామా చేసిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు

రత్నాకర్, జై వీర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వీరితోపాటు దాడి కుటుంబీకులు అనుచర వర్గం వైసీపీకి రాజీనామా చేసినట్టు తెలిపారు. బుధవారం తమ మాతృ పార్టీ తెలుగుదేశం పార్టీ లో చేరనున్నట్టు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం అపాయింట్మెంట్ ఇచ్చారని వారితో చర్చలు జరుపుతామని అన్నారు. పార్టీ వీడేందుకు గల కారణాలు పై ప్రశ్నించగా తెలుగుదేశం పార్టీతో చర్చలు అనంతరం కారణాలు వెల్లడిస్తామని అన్నారు.

### 'రా.. కదలిరా' అంటున్న టీడీపీ..

#### భారీ బహిరంగ సభలకు చంద్రబాబు ప్రణాళిక

తుని (కాకినాడ పార్లమెంట్), జనవరి 18-గుడివాడ (మచిలీపట్నం పార్లమెంట్), జనవరి 19-గంగాధర నెల్లూరు (చిత్తూరు పార్లమెంట్), కమలాపురం (కడప పార్లమెంట్), జనవరి 20-అరకు (అరకు పార్లమెంట్), మండపేట (అమలాపురం పార్లమెంట్), జనవరి 24-పీలేరు (రాజంపేట పార్లమెంట్ ), ఉరవకొండ (అనంతపురం పార్లమెంట్), జనవరి 25-కోవూరు (నెల్లూరు పార్లమెంట్), పత్తికొండ(కర్నూలు పార్లమెంట్), జనవరి 27-గోపాలపురం (రాజమండ్రి పార్లమెంట్), పొన్నూరు(గుంటూరు పార్లమెంట్), జనవరి 28-మాడుగుల (అనకాపల్లి పార్లమెంట్), టెక్కలి (శ్రీకాకుళం పార్లమెంట్), జనవరి 29-ఉంగుటూరు (ఏలూరు పార్లమెంట్), చీరాల(బాపట్ల పార్లమెంట్).

### జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోండి

మార్పులు గతంలో చూడని విధంగా వైద్య రంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో నాలుగైదు సబ్ సెంటర్లు ఉండగా ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఒక గ్రామ ఆరోగ్య కేంద్రంతో పాటు ఒక ఎ.ఎన్.ఎం, హెల్త్ ఆఫీసర్, వైద్య పరికరాలు, వైద్య సదుపాయాలు, మందులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఆ గ్రామంలో ఉండే రోగులు అదే గ్రామంలో వైద్యం పొందేలా మార్పులు వచ్చాయన్నారు.అక్కడ తగ్గక పోతే పి.హెచ్.సి లేదా కార్పొరేట్ ఆసుపత్రికి పంపడం జరుగుతున్న విషయాన్ని గుర్తుచేశారు. కొత్తగా చాలా పి.హెచ్.సిలను నిర్మించడం, పాత పి.హెచ్.సిలను ఆధునీకరించి అధునాతన హంగులు రూపుదిద్ది, అధునాతన వైద్యంతో పాటు మందులు సరఫరా, పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది నియామకాన్ని ఆయన వివరించారు.

భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజ శేఖరరెడ్డి పేదవాడికి ఉచిత వైద్యం అందించారని చెప్పారు. ఆ తరువాత ప్రస్తుత ముఖ్యమంత్రి తన పాదయాత్రలో వైద్యం అందక చనిపోయిన పేద వారి దుస్థితి ని చూసి చలించి పోయి ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత విస్తరించి పేదలకు ఉచిత ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా గ్రామ, వార్డు స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి కార్పోరేట్ స్థాయి వైద్య సేవలను ఇంటి వద్దకే తీసుకురావడం జరిగిందని అన్నారు. నేరుగా డాక్టర్ల నే మీ వద్దకు పంపి మీ అనారోగ్యాలను తెలుసుకొని మీకు ఏ సేవలు అవసరమో వాటిని ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆరోగ్య శ్రీ ఉచిత సేవలను రూ.25 లక్షల వ్యయం పెంపు దేశంలోమరెక్కడా లేదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వాడ వాడలా ఓ ఉద్యమంలా సాగుతుందని,దీనిని రాష్ట్రంలో చాలా మంది వినియోగించుకోవడం జరిగిందని అన్నారు.దీనిని ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు ఇలా ప్రతీ ఒక్కరు బాధ్యత గా తీసుకుని అందరకి చేరువయ్యేలా గడప గడపకు ప్రచారం చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య కిట్లను మహిళలకు పంపిణీ చేశారు.

తొలుత మహనీయులు విగ్రహాలకు పూలమాలలు వేసి సుమాంజలి ఘటించారు. అనంతరం వైద్య శిబిరాన్ని సందర్శించి డాక్టర్లు అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు.

అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య కిట్లను భీమిలి శాసనసభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ మహిళలకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా. పి.జగదీశ్వరరావు, నోడల్ అధికారి డా.ఉమావతి వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### బాల్య వివాహాల నివారణపై ఆర్డీఓ సమావేశం

మండల స్థాయిలో సిడిపిఓ, ఎమ్మార్వో ,ఎంఈఓ ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, స్టేషన్ హౌస్ ఆఫీసర్అర్బన్ వార్డు సచివాలయం వార్డు అడ్మిన్ సెక్రెటరీ, వి. ఆర్. ఓ, మహిళా పోలీస్.గ్రామస్థాయి సచివాలయంమహిళా పోలీసు ,పంచాయతీ సెక్రెటరీ విఆర్ఓ.పై అధికారులు బాల్యవివాహాలపై జరిగే అనర్థాలు గురించి విస్తృత ప్రచారం చేసి బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాల్యవివాహాలు ఎక్కడైనా జరిగినట్లయితే 1098 చైల్డ్ లైన్ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుపాం, గుమ్మలక్ష్మి పురం, జిఎం వలస తాసిల్దార్లు, ఎంపీడీవోలు,సిడిపిఓలు, ఎస్సైలు, ఎన్ రాజ్యలక్ష్మి నోడల్ ఆఫీసర్, ఐసీడీఎస్ పర్యవేక్షకులు, జిల్లా బాలల సంరక్షణ విభాగము సిబ్బంది పాల్గొనడం జరిగింది.

### అంగన్వాడీలకు సీరియస్ వార్నింగ్

బాలింతలకు పౌష్టికాహార కిట్‌ల పంపిణీలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం నాయకులు ఐదు దఫాలుగా చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలోనే డిమాండ్ల సాధన కోసం విడతల వారీగా ఆందోళన ఉధృతం చేస్తున్న అంగన్‌వాడీలు బుధవారం జిల్లా కలెక్టరేట్‌ల ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే ఏపీ సర్కార్ స్పందించింది.. అంగన్‌వాడీలకు ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది. జనవరి5 లోపు సమ్మె విరమించి విధులకు హాజరుకావాలని ఆదేశించింది. లేదంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. సమ్మె వల్ల బాలింతలు, చిన్న పిల్లలు ఇబ్బందిపడుతున్నారని, అంగన్‌వాడీలు దీన్ని దృష్టిలో పెట్టుకుని విధుల్లో చేరాలని కోరారు.

తొలుత అంగన్‌వాడీ సిబ్బంది 11 డిమాండ్‌లకు గాను నాలుగు డిమాండ్‌లను ప్రభుత్వం ఆమోదించి జిఓ విడుదల చేసింది. అయితే తమ ప్రధాన డిమాండ్ అయిన జీతాల పెంపు, గ్రాట్యుటీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని నిరవధిక సమ్మెలో ఉన్న లక్ష మందికి పైగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఇప్పుడు ప్రత్యేకంగా డిమాండ్ చేస్తున్నారు. మినీ వర్కర్లందరినీ పూర్తి స్థాయి కార్మికులుగా పదోన్నతి కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా అందుకు సంబంధించి జీఓ విడుదల చేయకపోవడంతో అంగన్‌వాడీ సంఘాలు నమ్మేందుకు సిద్ధంగా లేవు.

పలు రూపాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నిరసనను వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాలను ముట్టడిస్తూ వినతి పత్రాలను అందిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎక్కడికక్కడ ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నారు. మరోవైపు, విధుల్లో చేరాలని ప్రభుత్వం చేసిన విన్నపాన్ని కూడా వారు పట్టించుకోలేదు. తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు విధుల్లో చేరే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వం వారికి డెడ్ లైన్ విధించింది. జీతాలు పెంచలేమని తేల్చి చెప్పింది. గ్రాట్యుటీ విషయం తమ పరిధిలో లేదన్నది.

అంగన్‌వాడీ సిబ్బంది, కార్యకర్తలతో పలు దఫాలు చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో చివరకు వార్నింగ్ ఇస్తూ అంగన్వాడీ సంఘాలకు నోటీసులు జారీ చేసింది. 5వతేదీలోగా విధుల్లో చేరాల్సిందేనని తేల్చి చెప్పింది.

### జపాన్‌లో 155 భూకంపాలు.. 24కు చేరిన మృతుల సంఖ్య

తీవ్రమైన 155 ప్రకంపనలు వచ్చినట్లు గుర్తించారు. రిక్టర్ స్కేల్‌పై వీటి తీవ్రత 3-7.6 మధ్యలో నమోదైంది. మంగళవారం కూడా ఇక్కడ ఆరు సార్లు భూమి కంపించింది. మృతుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఈ ఉదయం 13 వరకు ఉన్న ఈ సంఖ్య ప్రస్తుతం 24కు చేరిందని జపాన్ టైమ్స్ పత్రిక వెల్లడించింది. భవనాలు కూలడం, అగ్నిప్రమాదాల కారణంగానే అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. ఇక నీగట, టొయామ, ఫుకూయ్, గిఫూ నగరాల్లో క్షతగాత్రులను గుర్తించారు. 45 వేల ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. అటు భూకంపం కారణంగా నిన్న జారీ చేసిన సునామీ హెచ్చరికల తీవ్రతను తాజాగా తగ్గించారు.

**భూకంపంతో అస్పైచి వీధిలో 200 కట్టడాలు దగ్ధం..**

పర్యాటక ప్రదేశమైన వాజిమా నగరంలోని అస్పైచి వీధిలో భూకంపం కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకొంది. ఈ ప్రాంతం కేవలం 280 చదరపు మీటర్లలోనే ఉండటంతో అగ్నికీలలు వేగంగా వ్యాపించాయి. మంటల ధాటికి 200 భవనాలు కాలిపోయాయి. ఈ విషయాన్ని జపాన్ పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ ఎన్‌హెచ్‌కే వెల్లడించింది. ఈ నగరంలోనే ఇప్పటివరకు 14 మరణాలు నమోదయ్యాయి. కొన్ని భవనాలు ఇప్పటికీ మంటల్లోనే ఉన్నాయి. ఈ నగరంలో 6 తీవ్రతతో భూకంపం సంభవించింది. నగరానికి వచ్చే ప్రధాన రహదారులన్నీ బీటలు వారి.. వాహనాలు కదలడం అసాధ్యంగా మారాయి.

ఇక సుజు ప్రాంతంలో 50కి పైగా భవనాలు కూలిపోయాయని అధికారులు ధ్రువీకరించారు. వీటిల్లో ఓ ప్రార్థనా మందిరం కూడా ఉంది. ఇక్కడి పోర్టును సునామీ అలలు తాకడంతో చాలా పడవలు బోల్తాపడ్డాయి.

షికా ప్రాంతంలో సోమవారం అత్యధికంగా 7 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఇక్కడ టోగి వైద్యశాల భవనం ధ్వంసమైంది. చాలా ఇళ్లు కూలిపోయాయి.

హిమి ప్రాంతంలో అత్యధికంగా కర్రలతో నిర్మించిన ఇళ్లు ఉంటాయి. తాజాగా వచ్చిన భూకంపంలో ఇవి చాలా వరకు దెబ్బతిన్నాయి.

జపాన్‌లో మంగళవారం కూడా భూప్రకంపనలు ఆగకపోవడం సహాయక చర్యలకు పెద్ద అడ్డంకిగా మారింది. అసలు ప్రాణనష్టం ఎంతో తెలుసుకోవడం ఇప్పుడు జపాన్ ముందున్న ప్రధాన సమస్య. వేల సంఖ్యలో జపాన్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్, ఫైర్ ఫైటర్లు, పోలీసులను భూకంప ప్రభావిత ప్రాంతాలకు తరలించారు. దారుణంగా దెబ్బతిన్న ప్రధాన రహదారుల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఈ ప్రాంతంలో ఉన్న ఏకైక ఎయిర్‌పోర్టులోని రన్‌వే భారీ పగుళ్లు ఏర్పడటంతో మూసివేయాల్సి వచ్చింది. ఇప్పుడు కాలంతో పోటీపడుతూ గాలింపు, సహాయక చర్యలు చేస్తున్నామని జపాన్ ప్రధాని కిషిద స్వయంగా వెల్లడించారు. ముఖ్యంగా భూకంప ప్రభావిత నోటో ద్వీపకల్పానికి సహాయక బృందాలు చేరడం ప్రధాన సమస్యగా మారిందని ఆయన వెల్లడించారు.

**తొలి 72 గంటలే ఎందుకు కీలకం..?**

సాధారణంగా భూకంపం నేరుగా మనిషి ప్రాణం తీయదు. కేవలం కూలిన భవనాలతోనే ప్రాణనష్టం ఉంటుంది. గత చరిత్రను పరిశీలిస్తే భూకంపాలు వచ్చిన సమయంలో 90శాతం మందిని తొలి మూడు రోజుల్లోనే రక్షించగలిగినట్లు గణాంకాలు చెబుతున్నాయని యూనివర్సిటీ కాలేజి లండన్‌కు చెందిన డిజాస్టర్ అండ్ హెల్త్ విభాగ ప్రొఫెసర్ ఇలాన్ కెల్మన్ చెబుతున్నారు. దీనికి తోడు వాతావరణం, సహాయక బృందాలు ఎంత వేగంగా చేరుకొన్నాయి, పరికరాలు ఎంత తొందరగా అందుబాటులోకి వచ్చాయి అనేది కీలకం. భూకంపం వచ్చిన తొలి 24 గంటల్లో స్థానికులు.. చేతులు, చిన్న చిన్న పరికరాలతో చేపట్టే సహాయక చర్యలు అత్యంత కీలకం. వీరే అత్యధిక మందిని కాపాడుతుంటారు. సోమవారం జపాన్‌లో భూకంపం వచ్చి 24 గంటలు ఇప్పటికే గడిచిపోయాయి. మంగళవారం కూడా ప్రకంపనలు కొనసాగుతుండటంతో కూలిన భవనాల శిథిలాల వద్ద సహాయక చర్యలు చేపట్టడం సవాళ్లతో కూడుకొన్నపని.

మరోవైపు అర్ధంతరంగా నిలిపివేసిన నాలుగు బుల్లెట్ రైళ్ల సేవలను జపాన్ పునరుద్ధరించింది. వీటి కారణంగా దాదాపు 1400 మంది చిక్కుకుపోయారు. ఈ రైళ్లు టొయమా స్టేషన్, కంజావా స్టేషన్ల మధ్య చిక్కుకున్నాయి.

# విశాఖ సమాచారమ్

బుధవారం 03-01-2024


## కె.కె.నాయర్ గురించి

కె.కె. నాయర్ అని పిలువబడే కందంగళం కరుణాకరన్ నాయర్ 1907లో సెప్టెంబర్ 7న కేరళలోని అలప్పుజాలోని గుటనకడు అనే చిన్న గ్రామంలో జన్మించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు, అతను ఇంగ్లాండ్ వెళ్లి 21 సంవత్సరాల వయస్సులో బారిస్టర్ అయ్యి స్వదేశానికి తిరిగి వచ్చే ముందు ఐసిఎస్ పరీక్షలో విజయం సాధించాడు.

కేరళలో కొంతకాలం పనిచేసిన ఆయన నిజాయితీకి పేరుగాంచారు. ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రజల సేవకునిగా పేరు తెచ్చుకున్నారు.

1945లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సివిల్ సర్వెంట్‌గా చేరారు. అతను వివిధ పదవులలో పనిచేశాడు. జూన్ 1, 1949న ఫైజాబాద్ డిప్యూటీ కమిషనర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు.

బాల రాముని విగ్రహం అయోధ్య మందిరంలో హఠాత్తుగా కనిపించిందని ఫిర్యాదు రావడంతో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అప్పటి ప్రధాని నెహ్రూ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ అక్కడికి వెళ్లి విచారణ చేయవలసిందిగా కె.కె.నాయర్‌ను కోరగా, కె.కె. నాయర్ తన సబార్డినేట్, శ్రీ గురుదత్ సింగ్ ని దర్యాప్తు చేసి నివేదిక ఇమ్మనమని కోరాడు.

సింగ్ అక్కడికి వెళ్లి సమగ్ర నివేదికను కేకే నాయర్‌కు అందించారు. హిందువులు అయోధ్యను రాముడు (రామ్ లల్లా) జన్మస్థలంగా ఆరాధిస్తున్నారు అని అది ఒక మసీదుగా ఉంది అని అక్కడ ముస్లింలు సమస్యలు సృష్టిస్తున్నారు కానీ అది హిందూ దేవాలయమని ఆయన నివేదిక తెలియచేసింది. అంతే కాక అక్కడ పెద్ద దేవాలయం నిర్మించాలని కూడా ఆయన సూచించారు. దాని కోసం ప్రభుత్వం భూమి కేటాయించాలని, గొడవలు జరగకుండా ముస్లింలు ఆ ప్రాంతానికి వెళ్లకుండా నిషేధించాలని ఆయన నివేదికలో పేర్కొన్నారు.

ఆ నివేదిక ఆధారంగా ఆలయానికి 500 మీటర్ల పరిధిలోకి ముస్లింలు వెళ్లడాన్ని నిషేధిస్తూ నాయర్ ఉత్తర్వులు జారీ చేశారు. (ఈ నిషేధాన్ని ఇప్పటి వరకు ప్రభుత్వం కానీ, కోర్టు కానీ ఎత్తివేయలేకపోవడం గమనార్హం).

ఇది విని, నెహ్రూ చిరాకు పడి కోపం తెచ్చుకుని ఆ ప్రాంతం నుండి హిందువులను తక్షణమే ఖాళీ చేయించి రామ్ లల్లాను తొలగించాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.

నెహ్రూ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ వెంటనే హిందువులను ఖాళీ చేయించాలని, రామ్ లల్లా విగ్రహాన్ని తొలగించాలని నాయర్‌ను ఆదేశించారు.

కానీ నాయర్ ఆ ఉత్తర్వులను అమలు చేసేందుకు నిరాకరిస్తూ, మరోవైపు, రామ లల్లాకు రోజూ పూజ చేయాలని మరో ఆదేశం జారీ చేస్తూ పూజకు అయ్యే ఖర్చు, పూజ చేసే పూజారి జీతం కూడా ప్రభుత్వమే భరించాలని ఉత్తర్వు జారీ చేశారు.

ఈ ఉత్తర్వుతో భయపడిన నెహ్రూ వెంటనే నాయర్‌ని ఆ పదవి నుండి తొలగించాలని ఆదేశించారు. అయితే, నాయర్ అలహాబాద్ కోర్టుకు వెళ్లి తన కేసు తానే వాదించుకుని నెహ్రూ జారీ చేయించిన తొలగింపు ఉత్తర్వులకు వ్యతిరేకంగా విజయం సాధించారు. నాయర్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అదే స్థలంలో పని చేసేందుకు అనుమతించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశం నెహ్రూకు చెంప పెట్టు లా తగిలింది.

ఈ పరిస్థితులు లో అయోధ్య వాసులు ఎన్నికల్లో పోటీ చేయాలని నాయర్‌ను కోరారు. అయితే ప్రభుత్వోద్యోగి అయిన తాను ఎన్నికల్లో పోటీ చేయలేనని నాయర్ చెప్పడంతో, నాయర్ భార్యను అయినా పోటీ చేయాలని అయోధ్య వాసులు కోరారు. ప్రజల అభ్యర్థనను అంగీకరిస్తూ, శ్రీమతి శకుంతలా నాయర్ ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల సందర్భంగా అయోధ్యలో అభ్యర్థిగా బరిలోకి దిగారు.

అప్పట్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించినా అయోధ్యలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి పై నాయర్ భార్య భారీ మెజారిటీతో గెలిచారు.

శ్రీమతి శకుంతల నాయర్ 1952లో జనసంఘ్‌లో చేరి సంస్థను అభివృద్ధి చేయడం ప్రారంభించారు. ఇది చూసి ఆశ్చర్యపోయిన నెహ్రూ మరియు కాంగ్రెస్ పార్టీ నాయర్‌పై ఒత్తిడి తీసుకురావడం తో నాయర్ తన పదవికి రాజీనామా చేసి అలహాబాద్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేయడం ప్రారంభించాడు. 1967లో పార్లమెంటుకు ఎన్నికలు ప్రకటించబడినప్పుడు, ప్రజలు నాయర్ మరియు అతని భార్యను పోటీకి ఒప్పించడంలో విజయం సాధించారు. బహ్రైచ్ మరియు కైసర్‌గంజ్ నియోజకవర్గాలను గెలవడానికి ప్రజలు నాయర్ దంపతులకు సహాయం చేసారు. వారిదిఅది ఒక చారిత్రాత్మక విజయం.

శకుంతల నాయర్ గారు మొత్తం గా ఒక సారి ఎమ్మెల్యే గా మూడు సార్లు ఎంపీ గా గెలిచారు

విచిత్రం ఏమిటంటే నాయర్ గారి పలుకుబడి ఎంత అంటే అతని డ్రైవర్ కూడా ఫైసలాబాద్ నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభ సభ్యునిగా ఒకసారి ఎన్నికయ్యాడు.

ఆ తర్వాత ఇందిర పాలనలో దేశంలో అత్యవసర పరిస్థితి విధించినపుడు ఈ దంపతులను అరెస్టు చేసి జైలులో పెట్టారు. కానీ వారి అరెస్టు అయోధ్యలో భారీ అలజడికి కారణం అవ్వడంతో భయపడిన ప్రభుత్వం వారిని జైలు నుండి వెంటనే విడుదల చేసింది.

ఆ దంపతులు అయోధ్యకు తిరిగి వచ్చి తమ ప్రజా సేవను కొనసాగించారు. స్వాతంత్ర్యానంతరం అయోధ్య కేసును తొలిసారిగా పరిష్కరించింది నాయర్. ఇది పూర్తిగా అతనిచే నిర్వహించబడింది. మరి ఇప్పటికీ కూడా ఆయన అధికారిగా జారీ చేసిన ఉత్తర్వులను హిందూ వ్యతిరేకులు మార్చలేకపోయారు.

నాయర్ జారీ చేసిన ఆ ఆదేశాలు ఆధారంగానే పూజలు మరియు రామ్ లల్లా దర్శనం ఇప్పుడు కూడా కొనసాగుతోంది.

1976లో, మిస్టర్ నాయర్ తన స్వగ్రామానికి తిరిగి రావాలనుకున్నాడు. అయితే ఆయన వెళ్లేందుకు ప్రజలు అనుమతించలేదు. అయితే నాయర్ తన చివరి రోజుల్లో తన స్వగ్రామంలో ఉండాలనుకుంటున్నానని ప్రజలకు నచ్చచెప్పి వీడ్కోలు తీసుకున్నారు.

సెప్టెంబర్ 7వ తేదీ 1977 లో ఆయన తన స్వగ్రామంలో శ్రీరామచంద్రమూర్తి పాదారవిందాలకు చేరుకున్నాడు. ఆయన చితాభస్మాన్ని స్వీకరించేందుకు ఒక బృందం కేరళకు వెళ్లింది. ఆ చితాభస్మాన్ని అలంకరించిన రథంలో ఘనంగా ఊరేగించి శ్రీరాముడు రోజూ స్నానం చేసి సూర్యుడిని ఆరాధించిన అయోధ్యలోని సరయు నదిలో నిమజ్జనం చేసారు.

నాయర్ కృషి వల్లనే మనం అయోధ్యలోని శ్రీరామ జన్మ భూమిలో పూజలు చేయగలుగుతున్నాం. అయోధ్య ప్రజలు అయనను దైవమైన వ్యక్తిగా పరిగణించడంలో అందుకే ఆశ్చర్యం లేదు.

ఆయన అయోధ్య విషయంలో చేసిన కృషికి గాను విశ్వ హిందూ పరిషత్ వారు అతని స్వగ్రామంలో భూమిని కొని అతనికి స్మారక చిహ్నం నిర్మించారు. కె.కె. నాయర్ పేరుతో ప్రారంభించబడిన ట్రస్ట్ సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మరియు శిక్షణను అందిస్తోంది.

## అవ్వాతాతల పింఛను పెంపు చరిత్రాత్మక ఘట్టం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, అవ్వాతాతలకు అందించే పింఛను సాయం పెంపు చరిత్రాత్మక ఘట్టమని, దేశంలోనే అత్యధిక పింఛను సాయం అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని భీమిలి శాసన సభ్యులు అవంతి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3000కు పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం భీమిలి నియోజకవర్గ పరిధిలోని ఆనందపురం మండలం గిడిజాల పంచాయతీలో అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వామ్యమయ్యారు. వేడుకలా పెరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం సాగగా.. అవ్వాతాతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పెరిగిన పింఛను సాయంపై ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పదికాలాల పాటు చల్లగా ఉండాలని ఆశీర్వాదాలు అందించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ముందుగా వృద్ధుల కాళ్లకు దండంపెట్టి ఆశీర్వాదాలు అందుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ అవ్వాతాతల కరతాళ ధ్వనుల మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పింఛనుదారులను ఉద్దేశించి మాట్లాడారు. పింఛన్ల సాయం పెంపు నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందని, ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అవ్వాతాతలకు,




వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు కొండంత అండగా నిలుస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన తండ్రి బాటలో పయనిస్తూ ప్రజలకు ఎవరూ చేయలేని సేవ చేస్తున్నారని, దేశంలోనే ప్రత్యేక పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. ఇచ్చిన మాటకోసం కట్టుబడి ఉండే వ్యక్తి ముఖ్యమంత్రి అని కొనియాడారు. ఇచ్చిన హామీలను ఒక బైబిల్, ఖురాన్, భగవద్గీత భావించి ముందుకు వెళ్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎవరి సిఫార్సులు లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. ఈ నాలుగున్నరేళ్లలో సంక్షేమం కోసం రూ.1000 కోట్లను వెచ్చించినట్లు వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున మాట్లాడారు. పింఛనుదారులకు మరింత ఆర్థిక భరోసా ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం పింఛను సాయాన్ని రూ.3000కు పెంచిందని పేర్కొన్నారు. దీంతో వారికి మరింత ఆర్థిక భరోసా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక తోడ్పాటును పింఛనుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి పింఛనుదారులకు పెరిగిన పింఛను అందించారు.

కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

**1. జగన్ లాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం మా అదృష్టం**

మాలాంటి పేదల బాధలు తెలిసిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నేడు రూ.3000కు పింఛను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సాయంతో మాకు మరింత ఆర్థిక భరోసా లభిస్తుంది. మాలాంటి వాళ్ల సమస్యలు, బాధలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం నిజంగా మా అదృష్టం.

**2. మా కష్టాలు తీరిపోయాయి...**

ఈ ముఖ్యమంత్రి హయాంలో మా కష్టాలు తీరిపోయాయి. సచివాలయాల ద్వారా ఇంటి వద్దకే సేవలందుతున్నాయి. ప్రతి నెలా ఒకటో తారీఖు పొద్దున్నే వాలంటీరు ఇంటికి వచ్చి పింఛను అందిస్తున్నారు. గతంలో పింఛను తీసుకోడానికి చాలా ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మాట తప్పని నాయకుడి రుణం తీర్చుకోలేనిది.

## ప్రత్యేక రైళ్ల పొడిగింపు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**

1. రైలు నెం. 09069 సూరత్-బ్రహ్మపూర్ స్పెషల్ సూరత్‌లో 17, 24, 31 జనవరి- 2024 (బుధవారం తేదీలు) 14.20 గంటలకు బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు 20:10 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది మరియు 20.12 గంటలకు బయలుదేరుతుంది. 20:58 గంటలకు మరియు 21:00 గంటలకు బయలుదేరు విజయనగరం 21.35 గంటలకు మరియు 21.50 గంటలకు బయలుదేరి మూడవ రోజు 01.15 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది. (03 పర్యటనలు)

2. తిరుగు దిశలో రైలు నెం. 09070 బ్రహ్మపూర్-సూరత్ స్పెషల్ 19, 26 జనవరి-2024 , 02 ఫిబ్రవరి-2024 (శుక్రవారాల్లో) బ్రహ్మపూర్ నుండి 03.30 గంటలకు బయలుదేరుతుంది, ఇది విజయనగరం 06.20 గంటలకు చేరుకుని 06.35 గంటలకు బయలుదేరుతుంది. పెందుర్తి 07:10గం మరియు బయలుదేరు 07.12గం దువ్వాడ 08:20 గంటలకు మరియు 08.22 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 13.45 గంటలకు సూరత్ చేరుకుంటుంది. (03 పర్యటనలు)

స్టాపేజ్‌లు: నందుబార్, ధరంగావ్, జలగోన్, భూసావల్, అకోలా, వార్ధా, బల్లార్ష, వరంగల్, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, సూరత్ మరియు బ్రహ్మపూర్ మధ్య పలాస

కూర్పు: 01- 1st AC; 02- 2rdAC కోచ్‌లు 06- 3rdAC కోచ్‌లు 8- స్లీపర్ క్లాస్ కోచ్‌లు, 3- జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు, 1-దివ్యగన్ కమ్ సెకండ్ క్లాస్, 1- లగేజ్ కమ్ బ్రేక్ వ్యాన్.

ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని అభ్యర్థించారు.

## అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపిన దూళి రంగనాయకులు



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** గత 22 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలంటూ రాంబిల్లి మండల కేంద్రమైన రాంబిల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద చేస్తున్న సమ్మెలో మంగళవారం నాడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు,జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొలుకులూరి విజయ్ బాబులు పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని,సీఎం జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని,పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ చిట్టిబాబు, రమేష్,గోవింద్,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యూజియంకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన

### 6 కోట్ల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నిర్మాణం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక కైలాసగిరి పై నిర్మించనున్న అడ్వాన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యూజియంకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ 4. 69 కోట్ల కేంద్ర నిధులు, 93. 80 లక్షల రూపాయల సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిధులతో అత్యాధునికమైన మ్యూజియం నిర్మాణాన్ని కైలాసగిరిపై నిర్మించనున్నారని చెప్పారు. పర్యాటక ప్రాంతమైన విశాఖ నగరానికి ఈ మ్యూజియం తలమానికంగా నిలవబోతోందని ఆయన అన్నారు. సంవత్సర కాలంలో ఈ మ్యూజియం నిర్మాణాన్ని పూర్తిచేసి వివిధ రాష్ట్రాల నుంచి విశాఖకు వచ్చే పర్యటనకు కొత్త ఎట్రాక్షన్ గా తీసుకురానున్నామని తెలియజేశారు. సహజసిద్ధ అందాల నగరమైన విశాఖ నగరాన్ని 30 ఏళ్లుగా అనేక హంగులు కల్పిస్తున్నామని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంతాన్ని మరింత సుందరీకరించాలన్న ఆలోచనతో ఉన్నారని అమర్నాథ్ తెలియజేశారు. ఈ మ్యూజియంలో త్రీడీ ఆర్ట్ గ్యాలరీ, సిలికాన్ మ్యూజియం, సోలార్ స్పేస్ టెక్నాలజీకి సంబంధించిన అనేక అంశాలను ఈ మ్యూజియంలో



పొందుపరచనున్నామని చెప్పారు. భవిష్యత్తులో అందుబాటులోకి రానున్న సాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థులకు, యువకులకు తెలియజేయాలన్న సంకల్పంతో ఈ మ్యూజియం నిర్మాణం చేపడుతున్నామని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానంలో రానున్న మార్పులకు అనుగుణంగా ఈ మ్యూజియంను సిద్ధం చేస్తున్నారని ఆయన చెప్పారు. విశాఖకు వచ్చే పర్యాటకులను మరింత ఆకర్షించేందుకు ఎంజీఎం పార్క్ దగ్గర సీ డెక్ ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే విశాఖ తీరంలోని ఐదు, ఆరు బీచ్లను సుందరీకరించామని మంత్రి అమర్నాథ్ వివరించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, సైన్సు సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సీఈవో డా. కె. జయరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ రవీంద్ర, సెక్రటరీ డి. కీర్తి, స్థానిక కార్పొరేటర్ కోరుకొండ వెంకట రత్న స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై కలెక్టర్లు, ప్రభుత్వం బెదిరింపులు ఆపాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు గత 23 రోజుల నుండి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నారు. వీరి న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించకుండా వీరిపై ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడాన్ని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ రోజు జిల్లా కలెక్టర్లు పేరుతో అంగన్‌వాడీలు సమ్మెను వెంటనే విరమించి జనవరి 5వతేదీ లోపు విధుల్లోకి చేరకపోతే వారిని ఉద్యోగాలనుండి తొలగిస్తామని సర్క్యులర్స్ జారీ చేసారు. అలాగే ప్రభుత్వం అంగన్‌వాడీల డిమాండ్స్ అన్ని పరిష్కరించినట్లు పేర్కొడం సరియైనది కాదు. ప్రభుత్వం ఇటువంటి బెదిరింపు చర్యలను వెంటనే ఆపాలి. అరెస్టులు, బెదిరింపులు, నిర్బంధాలతో ఉద్యమాన్ని అణిచివేయాలని అనుకుంటే అంతకంటే అవివేకం మరొకటి ఉండదు. ఇటువంటి బెదిరింపు చర్యలను వెంటనే విడానాడి వీరి న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలి. లేకపోతే తరువాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాము.

## ఇందిరానగర్ లో పలువురు మహిళా నాయకులను , అభిమానులను కలసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తూర్పు నియోజకవర్గ పరిధిలో 10 వార్డ్ ఇందిరానగర్ లో ఈరోజు జనసేన నాయకులు , ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పలువురు మహిళల లను , అభిమానులను కలిశారు. అభిమాన నాయకులు స్వయంగా తమ ప్రాంతానికి రావడంతో అధిక సంఖ్యలో మహిళలు హారితి ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అందరి క్షేమ సమాచారాలు తెలుసుకొని, ప్రతి ఒక్కరినీ పేరు పేరున పలకరించి వారి సమస్యలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఎప్పటిలాగే అందరికీ అందుబాటులో క్యాంప్ కార్యాలయం లో ఉంటానని, రాబోయే కాలంలో మరింత ఉత్సాహంగా మున్ముందు జరిగే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పురావస్తు శాఖకు లేఖ రాయడానికి కారణం ఇదే: టీటీడీ ఈవో ధర్మారెడ్డి

తిరుమల, తిరుపతిలో టీటీడీ చేస్తున్న మంటపాల పునర్నిర్మాణ కార్యక్రమం విమర్శలపాలు అవుతోంది. ఈ చర్యలపై ఇప్పటికే విపక్ష నేతలు టీటీడీని టార్గెట్ చేశారు. ఈ నేపథ్యంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ... అలిపిరి మంటపాల పునర్నిర్మాణంపై రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. పాదాల మంటపం ఇంతరకు పురావస్తుశాఖ పరిధిలో లేదని... అది ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితిలో ఉందని చెప్పారు.



పలుమార్లు ఆర్కియాలజీ డిపార్ట్ మెంట్ ను సంప్రదించినప్పటికీ స్పందన లేదని ధర్మారెడ్డి తెలిపారు. అందుకే మంటపాన్ని కూల్చే విషయంపై పురావస్తు శాఖకు లేఖ రాశామని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న పాదాల మంటపంపై రాజకీయాలు చేస్తూ భక్తుల ప్రాణాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. టీటీడీ వద్ద శిల్పకళ, ఆలయాల నిర్మాణాలకు సంబంధించిన అన్ని విభాగాలు ఉన్నాయని చెప్పారు. జనవరి 1వ తేదీతో వైకుంఠ ద్వార దర్శనం ముగిసిందని తెలిపారు. మొత్తం 6,47,452 మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారని చెప్పారు.

# తల నిండుగా దుప్పటి కప్పుకుని నిద్రించే అలవాటు మీకు ఉందా?



ప్రతి ఒక్కరికి నిద్రించే అలవాటు ఉంటుంది, కొందరికి దిండు లేకుండా నిద్రించే అలవాటు ఉంటుంది, మరికొందరికి కఠినమైన దిండు అలవాటు ఉంటుంది. అయితే చలికాలంలో కొంతమందికి నోరు మూసుకుని నిద్రపోయే అలవాటు ఉంటుంది.

అయితే మీ నిద్ర అలవాటు కూడా మీకు హాని కలిగిస్తుందని మీకు తెలుసా. శీతాకాలంలో, ప్రజలు తరచుగా తమ ముఖాలను మెత్తని బొంత లేదా దుప్పటితో కప్పుకుని నిద్రపోతారు. దీని వల్ల అనేక రకాల సమస్యలు తలెత్తుతాయి. తలనొప్పి, వాంతులు మరియు ఊపిరాడటం మొదలైనవి. మీరు కూడా ఉదయం నిద్ర లేవగానే ఇలాగే అనిపిస్తే డాక్టర్ల ఈ సలహాను పాటించండి.

నోరు మూసుకోకుండా నిద్రపోవాలని వైద్యులు ఎల్లప్పుడూ సిఫార్సు చేస్తారు, నోరు కప్పుకుని పడుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయో తెలుసుకోండి.

**స్లీప్ అప్నియా ప్రమాదం:** మీ నోరు కప్పుకుని నిద్రపోవడం వల్ల స్లీప్ అప్నియా వస్తుంది. స్లీప్ అప్నియా అనేది నిద్రపోతున్నప్పుడు శ్వాస తీసుకోవడంలో కొంత ఇబ్బంది ఉన్నప్పుడు ఒక పరిస్థితి. అందువల్ల, మీరు మీ నోటికి మెత్తనివేవీ కప్పుకుని నిద్రించకూడదు. నోరు మూసుకుని పడుకోవడం వల్ల నోరు మరియు ముక్కు ద్వారా గాలి ప్రవహించడం నిరోధిస్తుంది మరియు ఇది అప్నియాకు కారణమవుతుంది. అదనంగా, నోటిని కప్పి ఉంచడం వల్ల నిద్రలేమికి కారణమవుతుంది లేదా సాధారణ నిద్రతో పోరాడే వ్యక్తులకు పరిస్థితి మరింత దిగజారుతుంది.

**అలసినట్లు అనిపించు:** నోరు మూసుకుని నిద్రపోవడం వల్ల వేడెక్కుతుంది. వేడెక్కడం వల్ల వాపు, కండరాల తిమ్మిరి మరియు అలసటగా అనిపించవచ్చు.

**మెదడు దెబ్బతినే ప్రమాదం:** నిద్రపోతున్నప్పుడు తలను కప్పుకోవడం వల్ల ఆక్సిజన్ సరఫరా తగ్గుతుంది, ఇది అల్జీమర్స్ మరియు డిమెన్షియా ప్రమాదాన్ని పెంచుతుంది. మీ నోరు కప్పుకుని నిద్రించడం వల్ల మెదడు దెబ్బతింటుంది. అందువల్ల, నిద్రపోయేటప్పుడు మీ తలను కప్పుకోవద్దు.

**గుండెపోటు ప్రమాదం:** వాస్తవానికి, నోరు మూసుకుని నిద్రించే వారు చలి ప్రభావం లోపలికి చొచ్చుకుపోకుండా తలపై మెత్తని బొంతను కూడా కప్పుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆక్సిజన్ సరిగా అందక ఊపిరాడక పోవడం లాంటి పరిస్థితి ఏర్పడుతుంది. మీరు ఉబ్బసం రోగి అయితే లేదా గుండె సమస్యలతో బాధపడుతున్నట్లయితే, ఆక్సిజన్ లేకపోవడం వల్ల మీ పరిస్థితి చాలా తీవ్రంగా మారవచ్చు. కొన్నిసార్లు ఉబ్బసం, గుండెపోటు కూడా రావచ్చు.

**ఊపిరాడక భావన:** స్లీప్ అప్నియా, ఆస్తమా, గుండె జబ్బులు మరియు ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడేవారికి నోరు కప్పుకుని నిద్రపోవడం మరింత ప్రమాదకరం, ఎందుకంటే ఇది ఊపిరాడకుండా చేస్తుంది. అదే సమయంలో మూసి గదుల్లో నోరు మూసుకుని పడుకోవడం వల్ల ఊపిరాడక సమస్య వస్తుంది.

# పిల్లలు పుట్టే ఛాన్స్‌ని పెంచే రంగుల ఆహారాలు



మనం తీసుకునే ఆహారం రుచి, వాసన, రంగు బాగుంటేనే తినడానికి ఇష్టపడుతుంటాం. రుచి బాగున్నా తినే ఆహారం కలర్‌ఫుల్‌గా లేకపోతే తినడానికి అంతగా ఆసక్తి చూపించం. మన డైట్‌లో రంగురంగుల ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని నిపుణులు అంటున్నారు. ఆహారంలోని అసలు శక్తి వాటి రంగులోనే ఉంటుందని అంటున్నారు. ఒక్కోరంగు ఆహారానికి ఒక్కో ప్రత్యేకత ఉందని అంటున్నారు. మనం ఎంత కలర్‌ఫుల్ డైట్ తీసుకుంటే, అంత ఎక్కువ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, డిటాక్సిఫైయింగ్, ఫైటోన్యూట్రియెంట్స్, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయని అమెరికాకు చెందిన డాక్టర్ మార్క్ హైమన్ అన్నారు. అనారోగ్యాలకు చెక్ పెట్టే ఔషధాలుగా ఈ రంగురంగుల ఆహార పదార్థాలు సహాయపడతాయని అంటున్నారు. రెండు రంగుల ఆహారాలు కలిపి తింటే మరిన్ని ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు.

**ఎరుపు** : యాపిల్, టొమాటో, చెర్రీ, దానిమ్మ, స్ట్రాబెర్రీ, పుచ్చకాయ, బీట్‌రూట్, రెడ్ క్యాప్సికమ్, రెడ్ క్యాబేజీ, ఉల్లిపాయ ఎర్ర రంగులో ఉంటాయి. ఎరుపు రంగా ఆహార పదార్థాల్లో ఆహారాలలో ఫ్లేవోన్స్, లైకోపీన్, కెరోటినాయిడ్స్, ఫ్లొరెటిన్ వంటి ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. వీటిలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరంలో వాపును తగ్గించడానికి సహాయపడతాయి. వీటిలోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్రీరాడికల్స్ నుంచి శరీర కణాలను రక్షిస్తాయి.

**ఆరెంజ్ రంగు** : ఆరెంజ్ రంగులో ఉండే నారింజ, బొప్పాయి, క్యారెట్, పసుపు, గుమ్మడికాయ, బత్తాయి, మామిడి వంటి ఆహార పదార్థాల్లో ఆల్ఫా కెరోటిన్, కర్క్యుమిన్, బీటా కెరోటిన్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇది కొవ్వులో కరిగే కణజాలాలకు యాంటీ ఆక్సిడెంట్లను అందించడానికి సహాయపడతాయి. ఎండోక్రైన్ వ్యవస్థను ఆరోగ్యవంతంగా చేస్తుంది. సంతానోత్పత్తిని మెరుగు పరుస్తుంది. అంతేకాదు, ఆరెంజ్ రంగు ఆహార పదార్థాల్లో విటమిన్ సి ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పెంచడానికి సహాయపడుతుంది. ఆరెంజ్ రంగులో ఉండే పండ్లను తీసుకోవడం వల్ల రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. దాంతో గుండె జబ్బులు రావు.

**పసుపు రంగు** : నిమ్మ, పైనాపిల్, అరటి, మొక్కజొన్న, పసుపు క్యాప్సికం, పసుపు ఉల్లిపాయ వంటి ఆహార పదార్థాల్లో జింజెరాల్, ప్రీబయోటిక్ ఫైబర్, లుటిన్, రుటిన్, జియాక్సంతిన్‌లు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలపరుస్తాయి. గ్యాస్ట్రిక్ సమస్యను దూరం చేస్తాయి. డయాబెటిస్ ముప్పు ఉన్నవారికి ఈ రంగు ఆహారం మేలు చేస్తుంది.

**ఆకుపచ్చ రంగు ఆహారం** : అవోకాడో, పియర్, క్యాప్సికమ్, క్యాబేజీ, బెండకాయ, బ్రోకలీ, బచ్చలికూర, ఆవాలు వంటి ఆకుపచ్చ రంగు ఆహారాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అంటున్నారు. ఇందులో ఫైటోస్టెరాల్, టానిన్, సల్ఫోరాఫేన్, టైరోసోల్, థెఫ్లావిన్ ఉంటాయి. ఇవి మీ సిరలు, రక్తానికి మేలు చేస్తాయి. ఆకుపచ్చ రంగా ఆహారం మన డైట్‌లో చేర్చుకుంటే గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. వీటిలో విటమిన్-కె ఉంటుంది. ఇది రక్తవృద్ధి, ఎముక ఆరోగ్యానికి సాయపడుతుంది.

**నీలం** : వంకాయ, బ్లూబెర్రీ, బ్లూ క్యాబేజీ, బ్లూ బంగాళాదుంపలు, బ్లూ క్యారెట్ వంటి ఆహారాలలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ యాసిడ్స్, ఆంథోసైనిడిన్స్ ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి, ఇవి మెదడుకు శక్తివంతమైన ఆహారం. ఇవి మూడ్, జ్ఞాపకశక్తి, పని సామర్థ్యాన్ని పెంచుతాయి. ఈ రంగులో ఉండేవి రక్తపోటును నియంత్రిస్తాయి.

# ప్రోటీన్ అతిగా తీసుకుంటే కిడ్నీలకు ప్రమాదమా?




ఆరోగ్యంగా ఉండటానికి ప్రోటీన్ అత్యవసరం. కణజాలాల తయారీ, మరమ్మతు, దృఢత్వంలో ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రోగనిరోధక వ్యవస్థనూ మెరుగుపరుస్తుంది. ఎంజైములుగా పనిచేస్తూ ఒంట్లో జరిగే రకరకాల రసాయన చర్యలకు తోడ్పడుతుంది. ప్రోటీన్ ఆరోగ్యానికి మేలు చేస్తుందనే ఉద్దేశంతో కొంతమంది వారి హై ప్రోటీన్ డైట్ తీసుకుంటూ ఉంటారు. ప్రోటీన్ ఎక్కువగా తీసుకుంటే కార్బ్సను తగ్గిస్తుందని, శరీరం పోషకాలు, ఫైబర్‌ను గ్రహించు కోలేదని, జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబు తున్నారు. హై ప్రోటీన్ డైట్ తీసుకుంటే దీర్ఘకాలంలో శరీరంపై దుష్ప్రభావం చూపు తుందని నిపుణులు అంటున్నారు.

**ఎంత ప్రోటీన్ తీసుకోవాలి?**

రోజుకు మనం ఎంత ప్రోటీన్ తీసుకోవాలనేది వయస్సు, లింగం, కార్యాచరణ, ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. శారీరక శ్రమ ఎక్కువ చేయని వారు రోజుకు ప్రతి కిలోగ్రాము శరీర బరువుకు కనీసం 0.8 గ్రాముల ప్రోటీన్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ ఒక గంటకు పైగా తీవ్రత స్థాయి వ్యాయామాలు చేసే వారు, ప్రతి రోజు కిలో శరీర బరువుకు 1.2 - 1.7 గ్రాముల వరకు ప్రోటీన్ తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.

# కాళ్లు, చేతుల్లో ఈ లక్షణాలు దేనికి సంకేతం?



ఈ మధ్య కాలంలో రక్త హీనత సమస్య బారిన పడుతోన్న వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. మారుతున్న జీవన విధానాలు, ఆహార అలవాట్ల కారణంగా రక్త హీనత సమస్య పెరుగుతోంది. హిమోగ్లోబిన్ లోపం కారణంగా ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు కారణంగా మారుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం హిమోగ్లోబిన్ లోపం ప్రపంచానికే తీవ్ర సమస్యగా అభివర్ణించింది.

ఈ సమస్య ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. హిమోగ్లోబిన్ లోపంతో ఇబ్బంది పడే వారికి సరైన సమయంలో చికిత్స అందించకపోతే తీవ్ర సమస్యగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో రక్తం తగ్గితే నిత్యం చిరాకు, అలసట బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే శరీరంలో సరిపడ రక్తం లేకపోతే మెదడు ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది.

శరీరంలో సరిపడ రక్తం లేకపోవడాన్ని ముందస్తుగానే కొన్ని లక్షణాల ఆధారంగా గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ప్రధానమైనవి కాళ్లూ, చేతులూ జలదరిస్తున్నట్లు ఉండడం. శరీరంలో తగినంత రక్తం లేకపోతే శరీరంలోని సిరలకు ఆక్సిజన్ సరిగ్గా అందదు. దీంతో చేతులు, కాళ్లలో జలదరింపుగా ఉంటుంది. అలాగే తీవ్రమైన అలసట వేధిస్తుంది. తల తిరిగుతున్నట్లు భావన కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

అలాగే శరీరంలో రక్తం తగ్గితే.. జుట్టు సైతం రాలుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆకస్మాత్తుగా జుట్టు రాలితే శరీరంలో రక్తం తగ్గిందని అర్థం చేసుకోవాలి. ఇక నోటిలో పుండ్లు కావడం కూడా రక్త హీనతకు లక్షణమని చెబుతున్నారు. దీని వల్ల ఆహారం తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడుతాయి. అలాగే మొటిమల సమస్యలు వేధిస్తాయి. శరీరంలో రక్తం తగ్గితే ముఖం పసుపు రంగులోకి మారుతుంది.

పైన తెలిపిన లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇక రక్త హీనత సమస్యకు చెక్ పెట్టడానికి తీసుకునే ఆహారంలో తగినంత ఫైబర్, ప్రోటీన్, పండ్లు ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు.

# ఉంగరాల జుట్టున్న వారు వేడి నీటితో స్నానం చేయకూడదా?



పొడవాటి జుట్టు కావాలనేది ఒకప్పటి అమ్మాయిల ట్రెండ్. కానీ ప్రస్తుతం అమ్మాయిల ఫ్యాషన్ అభిరుచి మారింది. నేటికాలంలో గిరజాల జుట్టు (కర్లీ హెయిర్) కూడా ప్రతిఒక్కరినీ ఆకట్టుకుంటోంది. జుట్టు స్ట్రెయిట్ చేయని వారు కర్లీ చేసుకుంటున్నారు. జుట్టు స్ట్రెట్‌గా ఉండేవారు అవసరం అయినప్పుడు కర్లీ చేసుకుంటూ ఉంటారు. కొందరికి జుట్టు సహజంగానే కర్ల్ ఉంటుంది. అయితే సాధారణ జుట్టుతో పోలిస్తే గిరజాల జుట్టును సంరక్షించుకోవడం అంతగా సాధ్యం కాదు.

నిజానికి జుట్టును సంరక్షించడంలో షాంపూ కీలక పాత్ర పోషిస్తుంది. షాంపూ జుట్టును శుభ్రం చేయడానికి మాత్రమే అని చాలా మంది అనుకుంటారు. జుట్టు సహజ ఆకృతిని నిలుపుకోవడంలోనూ షాంపూ కీలకమే. ఉదాహరణకు గిరజాల జుట్టు కోసం సల్ఫేట్లు, ఆల్కహాల్, పారాబెన్స్ వంటి రసాయనాలు లేని షాంపూని ఎంచుకోవాలి.

కెమికల్ షాంపూలు జుట్టుకు హానికరం. ఉంగరాలు లేదా నిటారుగా ఉండే జుట్టును మృదువుగా ఉంచడానికి తేమ, సహజ నూనెలు అవసరం అవుతాయి. కాబట్టి తరచుగా షాంపూ చేయకపోవడం మంచిది.

మీరు ఎంత ఎక్కువ షాంపూ చేస్తే జుట్టు అంత గరుకుగా మారుతుంది. కాబట్టి దానిపై శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం. వారానికి రెండుసార్లు షాంపూ పెట్టుకోవాలి. అలాగే జుట్టుకు నూనె రాసుకోవాలి. హెయిర్ కండిషనింగ్ విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి.

షాంపూ చేయడానికి ముందు కొన్ని కండిషనింగ్ ఆయిల్ లేదా నోరిషింగ్ హెయిర్ మాస్క్‌ని ఉపయోగించాలి. జుట్టుకు మెరుపును జోడించి, మృదువుగా మార్చే హెయిర్ మాస్క్ ఉపయోగించవచ్చు. 2 టీస్పూన్ల ఆలివ్ ఆయిల్, 1 గుడ్డు, 1 టేబుల్ స్పూన్ మయోనైస్, 2 టేబుల్ స్పూన్ల వెనిగర్ మిక్స్ చేసి జుట్టుకు అప్లై చేస్తే సరి. అలాగే తల స్నానం చేయడానికి ఎల్లప్పుడూ చల్లని నీటిని మాత్రమే ఉపయోగించాలి. వేడినీళ్లు, గోరువెచ్చని నీళ్ల కూడా కర్లీ హెయిర్‌కు మంచిది కాదు. ఇది క్యూటికల్స్ తెరుచుకునేలా చేస్తుంది. ఫలితంగా గరుకుగా, చింపిరిగా జుట్టు తయారవుతుంది. జుట్టు రాలడం కూడా పెరుగుతుంది.

# విటమిన్ ట్యాబ్లెట్స్ వాడుతున్నారా?



శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి విటమిన్లు చాలా అవసరం. ముఖ్యమైన విటమిన్లన్నీ ఆహారం ద్వారా లభిస్తాయి. రోజువారీ ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి. విటమిన్లు కూరగాయలలో ఎక్కువగా ఉంటాయి. క్రమం తప్పకుండా కూరగాయలు, చేపలు, గుడ్లు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మనకు తెలియకుండానే తక్కువ విటమిన్లు తీసుకుంటాం. అంటే, మనం సరైన ఆహారం తీసుకుంటున్నామని అనుకుంటాం, కానీ శరీరానికి సరిపడా అన్ని పోషకాలు అందవు.

చాలా మంది మెడికల్ షాపుల్లో విటమిన్ ట్యాబ్లెట్లు కొని తింటుంటారు. ఇలాంటి అలవాటు తెలియకుండానే ఆపదలు తెచ్చిపెడతాయి. విటమిన్లను ఎల్లప్పుడు ఆహారం ద్వారానే తీసుకోవాలి. ముఖ్యంగా విటమిన్ ఎ చాలా శక్తివంతమైనది. ఇది నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ధూమపానం చేసే వారు విటమిన్ ఎ మాత్రలు తరచూ వేసుకోవడం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్ వస్తుందని అమెరికన్ నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధన చెబుతోంది. తగినంత విటమిన్ ఎ పొందడానికి చిలగడ దుంపలు, క్యారెట్లు, పండ్లు తినాలి.

విటమిన్ B6 రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా శరీరాన్ని బలపరుస్తుంది. కానీ ఈ విటమిన్ రిచ్ టాబ్లెట్‌ను ఒక రోజులో 10 mg కంటే ఎక్కువ తీసుకుంటే నరాల సమస్యలు తలెత్తుతాయి. అంతే కాకుండా, చర్మ సమస్యలు, వికారం, గుండెల్లో మంట వచ్చే అవకాశాలు పెరుగుతాయి. రోజువారీ ఆహారంలో చేపలు, బంగాళదుంపలు, పిస్తా వంటి ఆహారాలను తింటే బీ6 పరిపడా అందుతుంది.

శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి విటమిన్ సి సహాయపడుతుంది. అయితే దీన్ని రోజూ ట్యాబ్లెట్స్ రూపంలో తీసుకుంటే కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశం ఎక్కువ. బొప్పాయి, నారింజ, బ్రకోలీ, టొమాటోలను ప్రతిరోజూ తింటే శరీరంలో తగినంత విటమిన్ సి ఉత్పత్తి అవుతుంది.

చాలా మంది ట్యాబ్లెట్లలో అన్ని విటమిన్లు ఉంటాయని, వాటిని తినడం ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుకోవడం సాధ్యమవుతుందని అనుకుంటారు. అందుకు మల్టీ విటమిన్ మాత్రలు తరచూ వినియోగిస్తుంటారు. కానీ ఆ ఆలోచన అస్సలు కరెక్ట్ కాదు. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

# రాగి లడ్డూలు, రాగి రొట్టెలు తింటే లాభాలు ఏమిటి?



చిరుధాన్యాలలో రాగులకి మంచి పేరు ఉంది. రాగులు శరీరానికి మంచి బలాన్ని ఇస్తాయి. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రాగి పిండిని చిన్నపిల్లలకు కూడా ఆహారంగా పెడతారు. రాగి జావ, రాగి సంగటి, రాగి దోశ, రాగి లడ్డు, రాగి రొట్టె ఇలా ఏ విధంగానైనా మనం వీటిని తీసుకోవచ్చు. వీటి ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.

రాగి పిండిని జావగా చేసుకుని, పాలతో లేదా మజ్జిగతో కలిపి సేవిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. డ్రైఫ్రూట్స్‌లో ఉన్న అనేక గుణాలు ఒక్క రాగులలో ఉన్నాయంటే ఎంత మాత్రం ఆశ్చర్యం లేదు.

రాగి రొట్టెలు తింటుంటే అందులోని కాల్షియం, ఐరన్, ఇతర ఖనిజాల వల్ల ఇవి ఎముకలకు, కండరాలకు బలాన్నిస్తాయి.

ఎసిడిటీ, గ్యాస్‌తో బాధపడే వారికి రాగి జావ అద్భుత ఔషధం. రాగులలో కాల్షియంతో పాటు ఫైబర్ వుండటం వల్ల మలబద్ధకం, అజీర్ణ సమస్యలు దరిచేరవు. బాలింతలు రాగితో చేసిన లడ్డూలు తింటే పాలు పడతాయి.

రక్తహీనత సమస్య నిరోధించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి రాగులు ఎంతో దోహదపడతాయి.

డయాబెటీస్, బీపీ, అలసట, ఊబకాయం, అతి ఆకలి వంటి దీర్ఘ వ్యాధులను కూడా ఈ రాగులు నివారిస్తాయి.

## చెత్తల మధ్యలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ సిటీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోతుందని పారిశుధ్యం క్లీన్ చెయ్యకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొయ్యి రామకృష్ణ యాదవ్ ఆవేదన వ్యక్తం చేసారు. జీవీఎంసీ పరిధి 20వార్డులో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం చుట్టూ చెత్త వేయడం పై ఆయన మండిపడ్డారు. ముఖ్య నేతల విగ్రహాలు పెట్టడం ఎంత ముఖ్యమో వాటిని శుభ్రం చేసి గౌరవించడం అంతే ముఖ్యమని యాదవ్ సూచించారు. వార్డ్ కార్పొరేటర్ నక్కెల్ల లక్ష్మి కనీసం వార్డ్ పారిశుధ్యం పై దృష్టి పెట్టకపోవడం పై రామకృష్ణ అసహనం వ్యక్తం చేసారు. అధికారం లో ఉండి ప్రజల ఆరోగ్యం పట్ల కనీస జాగ్రత్తలు తీసుకోపోవడం పై ఆయన అసహనం వ్యక్తం చేసారు. రాష్ట్రానికి సుపరిపాలన అందించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం చుట్టూ చెత్త వేస్తున్నా వైసీపీ నేతలు, జీవీఎంసీ సిబ్బంది చోద్యం చూస్తున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే విగ్రహం ముందు చెత్తతొలిగించి వార్డు పారిశుధ్య పనులు చేపట్టకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## మంత్రి అమర్నాథ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నూకాంబికా పాలకవర్గం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అమ్మవారిని దర్శించుకొని జ్యోతులు వెలిగించి పూజలు నిర్వహించిన వందలాది భక్తులకు ప్రసాదం అందజేశారు. చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, అసిస్టెంట్ కమీషనర్, ఈఓ బండారు ప్రసాద్, ధర్మకర్తలు రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాధ్ ని మింది లోని ఆయన స్వగృహం లో కలసి షాలువాలు, గజమాల, జ్ఞాపిక లతో సత్కరించి అర్చకుల వేదమంత్రాల మధ్య అమ్మవారి ఆశీర్వాదం తో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారి నూతన దేవాలయం పునర్నిర్మాణం లో ప్రభుత్వపరంగా తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని, భక్తులకు కొత్తఅమావాస్య జాతర లోపు అమ్మవారి దర్శనం కలగజేయడానికి ఆనందరం కృషి చేయాల్సిన బాధ్యత ఉందని మరోసారి గుర్తుచేశారు. కార్యక్రమంలో అలయ ఈవో బండారు ప్రసాద్, పాలక మండల సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.


విశాఖ సమాచారమ్

ప్రతులకు, ప్రకటనలకు

సెల్: 9393949345

8247526179


# కడప స్టీల్ ప్లాంట్ అనే బిస్కెట్ వేస్తే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్‌ను కానుకగా ఇచ్చేశారు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వెయ్యి రోజులకు పైగా కార్మికులు చేస్తున్న పోరాటాన్ని, ఆంధ్రుల హక్కుగా ఏర్పాటైన విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇందులో భాగంగా విశాఖ స్టీల్ ప్లాంట్ లోని బ్లాస్ట్ ఫర్నేస్‌ను జిందాల్ కంపెనీకి అప్పగించారు. జిందాల్ కు చెందిన జే ఎస్ డబ్ల్యు గ్రూపు కడపలో ఉక్కు కర్మాగారం నిర్మిస్తుందంటూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అక్కడ పునాది రాయి కూడా పడని ఆ స్టీల్ ప్లాంట్ పేరిట జిందాల్ ప్రతినిధులు పదేపదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలుస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ కబ్జా చేయడం ప్రారంభించారు. అందులో భాగంగా అత్యంత కీలకమైన బ్లాస్ట్ ఫర్నేస్ -3 ను ముఖ్యమంత్రి సహకారంతో చేజిక్కించుకున్నారు. కార్మికుల నుంచి, విశాఖ వాసుల నుంచి, అన్ని రాజకీయ పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్నా పట్టించుకోకుండా జిందాల్ ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి, రాష్ట్ర పరిశ్రమల మంత్రిగా వ్యవహరించడం గమనార్హం. 31 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రానికి ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా జిందాల్ కు కట్టబెట్టే పనిలో బిజీగా ఉంది. అందులో భాగంగానే బ్లాస్ట్ ఫర్నెస్ జిందాల్ పరమైంది.

విశాఖ స్టీల్ కర్మాగారం, ఐదారు దశాబ్దాల క్రితం, ఉత్తరాంధ్ర ప్రజలు ఉద్యమాలు చేయడం కారణంగా వచ్చిన ప్రాజెక్టు. అప్పటిలో, ఏడుగురు రాష్ట్ర ఎంపీలు వారి పార్లమెంట్ సభ్యత్వం వదులుకుంటామని ఒత్తిడి పెట్టిన తర్వాత, కేంద్రం లొంగి విశాఖలో స్టీల్ ప్లాంట్ నిర్మించడానికి ఒప్పుకుంది. విశాఖ స్టీల్ వలన, వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా, ఈ ప్రాంతంలో ఎన్నో విధాలుగా పారిశ్రామిక అభివృద్ధి జరిగింది. అటువంటి ప్లాంటును ఇప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రైవేటైజ్ చేసే నిర్ణయం ఇక్కడి ప్రజలకు వెన్నుపోటు వంటిది.

అప్పటి రాష్ట్ర ప్రభుత్వం, విశాఖ స్టీల్ ప్రభుత్వరంగం లోనే ఉంటుందని నమ్మించి, సుమారు 20,000 ఎకరాలను రైతుల వద్ద నుంచి, అప్పటి భూసేకరణ చట్టం క్రింద సేకరించింది. ఆ కారణంగా విశాఖ స్టీల్ ను ప్రైవేట్ చేయడం చట్ట విరుద్ధం అవుతుంది. ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన పాత్ర ఉండటం దృష్టిలో పెట్టుకుని, ఇప్పటికే ప్రైవేటు కంపెనీలకు అప్పగించకూడదని, కేంద్రాన్ని నిలదీసే బదులు, మీ ప్రభుత్వం మౌనం వహించడం తగదు.

విశాఖ స్టీల్ ప్రైవేటైజ్ చేసిన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంకోచించకుండా వ్యతిరేకిస్తుందని ఉత్తరాంధ్ర ప్రజలు ఆశించారు, కాని ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి చూపించడం బాధాకరంగా ఉంది. ఉత్తరాంధ్ర ప్రజల



ఉద్దేశాలను గౌరవించని రాజకీయ పార్టీలను, ఇక్కడి ప్రజలు సమర్ధించరని గుర్తించాలి.

విశాఖ స్టీల్ ఆర్థికంగా బలహీనపడటానికి ముఖ్యమైన కారణం, కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ కు కావలసిన స్వంత ఇనుప గనిని ఏళ్ల తరబడి కేటాయించక పోవడం. అదే కేంద్రం, గత తొమ్మిది సంవత్సరాలలో, ప్రైవేటు కంపెనీలకు విచ్చలవిడిగా బిలియన్ డాలర్ల మూల్యం ఉన్న వందలాది గనులను తక్కువ ధరలకు ధారాదత్తం చేసినా, విశాఖ స్టీల్ కు మాత్రం ఇనుపగనిని ఇవ్వకపోవడం, ప్రైవేటు కంపెనీల మీద కేంద్రం చూపిస్తున్న అత్యంత వ్యామోహానికి ఋజువు. అదీకాక, కేంద్రం విశాఖ స్టీల్ కు కొద్దిగా ఆర్థిక సహాయం కూడా చేసి ఉంటే, ప్లాంట్ ఎప్పుడో లాభాల లోనికి వచ్చి, సమస్యలు లేకుండా మిగిలిన స్టీల్ ప్లాంటులతో పోటీ చేసే స్థితిలో ఉండేది.

కొన్ని రోజుల క్రింద, తనే ఆర్థిక సహాయం చేయడం బదులు, కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ మూడవ బ్లాస్ట్ ఫర్నేస్ ను పునరుద్ధరించడం కోసం, ఒత్తిడి పెట్టి జిందాల్ స్టీల్ కంపెనీ తో ఒప్పందం చేయించి, ప్లాంటును ప్రైవేటైజ్ చేయడంలో మొదటి అడుగు తీసుకుంది. అదే జిందాల్ స్టీల్ కంపెనీకి కేంద్రం ముందే స్వయం ఇనుపగనిని ఇచ్చి, వైజాగ్ స్టీల్ పట్ల విచక్షణ చూపించింది. ఆ విషయంలో ప్రభుత్వం మౌనం వహించడం చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నది.

విశాఖ స్టీల్ ను కేంద్రం ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడాన్ని రాష్ట్రప్రభుత్వం వ్యతిరేకంచకపోవడం, విశాఖ స్టీల్ కు కావలసిన సహాయం గురించి ఎటువంటి చర్యలు తీసుకోక పోవడమే కాకుండా, విశాఖ స్టీల్ తో పోటీ పడే ఇంకొక స్టీల్ ప్లాంటును కడపలో పెట్టే నిర్ణయం తీసుకోవడం, ప్రభుత్వరంగంలో నిర్మించే బదులు ఆ ప్రాజెక్టును జిందాల్‌కు కట్టపెట్టడం, ఆ ప్రాజెక్టు పేరున, జెఎస్‌డబ్ల్యూకు అతివిలువైన 3,149 ఎకరాల భూమిని, ఎకరానికి 1.6 లక్షల రూపాయలకు బదలాయించడం, పైగా ఆ ప్రాజెక్టు కు కావలసిన ముడి ఇనుమును ఇప్పించాలని, ప్రాజెక్టుకు కావలసిన మౌలిక సదుపాయాలకు కేంద్రం 700ల కోట్లరూపాయల సహాయం చేయాలని కోరడం విశాఖ స్టీల్ విషయంలో చూపని ఆసక్తి, రాష్ట్ర ప్రభుత్వం జెఎస్‌డబ్ల్యూ విషయంలో చూపడం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా అతి తక్కువ ధరలకు ఇనుపగనులను ఇచ్చిన ప్రైవేట్ కంపెనీలలో, అత్యంత అధికంగా గనులు పొందిన కంపెనీ జెఎస్‌డబ్ల్యూ కంపెనీ అని మీ అధికారులే చెబుతున్నారు.

కరోనా కష్టకాలంలో ఆక్సిజన్ ప్రజల ప్రాణాలను కాపాడిన స్టీల్ ప్లాంట్ ప్రాణాన్ని తీసేస్తున్నారు. స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కోసం నిర్మించినటువంటి గంగవరం పోర్ట్ లో రాష్ట్ర ప్రభుత్వ వాటాను సైతం గంపగుత్తగా అమ్మేస్కున్నాడు.వెయ్యి రోజు నుంచి పోరాటం జరుగుతుంటే కొన్ని వందల సార్లు విశాఖపట్నం వచ్చారు ఒక్కసారి కూడా సీఎం స్టీల్ ప్లాంట్ శిబిరాన్ని సందర్శించలేదు, అది సరి కదా కనీసం స్టీల్ ప్లాంట్ కార్మికుల ముఖాన్ని కూడా చూడలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్రాణం లాంటి గంగవరం పోర్ట్ లో ఉన్న 10.24 శాతం వాటాను అమ్మేశారు.కనీసం ఈ సీఎం ఒక్కసారైనా స్టీల్ కార్మికులు నిరసన శిబిరం వద్దకు వచ్చారా.

స్టీల్ కార్మికుల పక్షాన ఢిల్లీ వెళ్లి పెద్దలతో మాట్లాడారా.తమ్ముడు మీద కేస్ కోసం మాట్లాడిన దానిలో ఒకటో వంతు స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడి ఉంటె బాగుండేది.

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి విషయంలో కూడా నిర్లక్ష్యంగా ఉన్నారు. ఒరిస్సాలో స్టీల్ ప్లాంట్ తీసుకుంటానంటే ఆ సీఎం ఒప్పుకోలేదు సేలం స్టీల్ ప్లాంట్ తీసుకుంటానంటే తమిళనాడు సీఎం ఒప్పుకోలేదు.చివరికి ఝార్ఖండ్, ఛత్తీస్గఢ్లో స్టీల్ ప్లాంట్ జోలికి వెళ్తే అక్కడ సీఎంలు ఒప్పుకోలేదు కానీ మన రాష్ట్ర సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం వారు అడక్క ముందే స్టీల్ ప్లాంట్ ని ఇచ్చేయడానికి సిద్ధపడిపోయారు.

స్టీల్ ప్లాంట్ విషయంలో ముందు నుంచి మా జనసేన పార్టీ మా జనసేన అధిపతి చాలా స్పష్టమైన వైఖరితో ఉన్నారు.. అదే స్టీల్ ప్లాంట్ లో రెండు లక్షల మందితో సదస్సు నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్టీల్ ప్లాంట్ సమస్య తెలిసేలా చేసాం.

కార్మికులతో మాట్లాడి ప్రధాని విశాఖ పర్యటనలో ఉన్న సమయంలో నేవీ విడిది లో ఉన్న సమయంలో ప్రధానికి స్టీల్ ప్లాంట్ కోసం వివరించింది పవన్ కళ్యాణ్.

ఆలస్యమైనా, ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్ కు ప్రాధాన్యత ఇచ్చి, విశాఖ స్టీల్ ను ప్రైవేటు కంపెనీకి అప్పగించకూడదని, ప్లాంటుకు కావలసిన స్వంత ఇనుప గనిని వెంటనే కేటాయించాలని, ప్రత్యేకమైన ఆర్థిక సహాయం అందించి విశాఖ స్టీల్ ను పెంపొందించాలని, కేంద్రాన్ని డిమాండ్ చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమం లో కోన తాతారావు,గడసాల అప్పారావు, PVSN రాజు, నాగలక్ష్మి చౌదరి,గంధం వెంకట్రావు, గొల్ల కోటి సామన్న,లక్ష్మణరావు ,భోగిల శ్రీనివాస్ పట్నాయక్, భార్గవ్‌పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం కె కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో అనేక సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులు చేయడం ద్వారా విశాఖ ఉత్తర నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మెన్ శ్రీ కె కె రాజు అన్నారు. ఈమెరకు ఈరోజు 26 వవార్డు పరిధి శంకువాణి పాలెం, లలిత నగర్, రామకృష్ణ నగర్, ఎన్జీవో ఎస్ కాలనీ తదితర ప్రాంతాల్లో 52.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఈరోజు 26 వార్డు ఇంచార్జ్ పీలా వెంకటలక్ష్మితో కె కె రాజు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఆయా ప్రాంత ప్రజలతో మాట్లాడి వార్డు సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ విద్య, ఉపాధి ఆరోగ్యం పై దృష్టి సారించిన ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి గారు నియోజకవర్గం పరిధి వార్డుల వారీగా మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టారన్నారు. అలాగే ప్రజా ప్రతినిధులు సైతం నిత్యం ప్రజల మధ్య ఉండే విధంగా అనేక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు రూపకల్పన చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలోఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు,14వవార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, బోడేటి కిరణ్, రేవతిరావు, పాండవశ్రీను, సునీల్, శేషు, విజయపాల్, ప్రకాష్,బాపూన్ చౌదరి, అమ్మాజీ, శ్యామల, రమాదేవి, జి.లక్ష్మి, సుశీల, గౌషియా, బాబ్జాన్, పి.రాము, శ్యామ్, మరియు జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు హామీ పట్ల "ఎఐఎన్ఈఎఫ్" ఉపాధ్యక్షులు పూర్ణచంద్ర రావు కృతజ్ఞతలు




**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** వచ్చే వందరోజుల్లో తెలంగాణ రాష్ట్రం లోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించటం పట్ల అఖిల భారత వార్తాపత్రిక ఉద్యోగుల సమాఖ్య (ఎ ఐ ఎన్ ఈ ఎఫ్ ) హర్షం వ్యక్తం చేసింది.

ఫెడరేషన్ సీనియర్ ఉపాధ్యక్షులు చలాది పూర్ణచంద్ర రావు నేడు ఒక ప్రకటనలో జర్నలిస్టుల సమస్యలలో ప్రధానంగా స్వంత ఇల్లు లేక అనేక మంది పాత్రికేయులు అధిక అద్దెలు చెల్లెస్తూ ఇతర ముఖ్య అవసరా లు మానుకుని తీవ్ర ఇక్కట్లకు గురి అవుతున్నారని పూర్ణచంద్ర రావు ఆవేదన వ్యక్తం చేశారు.కనుక వారికి వెంటనే కనీసం 100 గజాలు ఉచితంగా మంజూరుచేసి దీర్ఘకాలిక రుణప్రాతిపాధిక మీద రుణములు ప్రభుత్వమే కల్పించాలని కోరారు.

కేరళ, తమిళనాడు, తదితర రాష్ట్రాలు రిటైర్డ్ జర్నలిస్టులు, నాన్ జర్నలిస్ట్ లకు కు పెన్షన్ ఇచ్చి ఔదార్యం చూపుతున్నాయని, అలాగే తెలంగాణాలో కూడా పెన్షన్ పథకాన్ని ఆ రాష్ట్రాల్లో అమలుచేస్తున్న రీతిలో అమలు చేసి వృద్ధులు అయిన నిస్సహాయ జర్నలిస్టులను ఆదుకోవాలని పూర్ణచంద్ర రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.అలాగే రిటైర్డ్ జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, రేషన్ కార్డులు కూడా మంజూరుచేసి అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు. వందరోజుల్లో జర్నలిస్టుల సమస్యలు తీర్చే దిశలో మీరు తీసుకున్న చొరవకు ఎ ఐ ఎన్ ఈ ఎఫ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశాసారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఇప్పటికే జి ఓ జారీ చేసి అప్లికేషన్లు కోరటం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. అయితే దాని ధరలో 40 శాతం జర్నలిస్ట్ తన వాటాగా చెల్లించాలనే నిబంధన జర్నలిస్టులకు భారంగా ఉంటుందని కనుక పూర్తీ గా ఉచితంగా స్థలాలు మంజూరు చేసి, ఏనాటినుండో పెండింగ్ లో వుండి పరిష్కారం కానీ రిటైర్డ్ జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని పూర్ణచంద్ర రావు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ఈ ప్రకటన ద్వారా కూడా విజ్ఞప్తి చేశారు.

## రాజమండ్రి పురపాలక సంఘం మాజీ చైర్మన్,కవి,రచయిత క్రొవ్విడి లింగరాజు వర్ధంతి (జనవరి 3)



క్రొవ్విడి లింగరాజు స్వాతంత్ర్య సమర యోధులు, పత్రికా సంపాదకుడు, పత్రికా రచయిత, అనువాద రచయిత, సంఘసంస్కరణాభిలాషి, రాజకీయ విశ్లేషకుడు. రాజమండ్రి పురపాలక సంఘం అధ్యక్షులుగా, శాసన సభ్యులుగా రాష్ట్రానికి, అఖిలభారత స్వాతంత్ర్య సమర యోధుల సంఘానికి ఉపాధ్యక్షులుగా దేశానికి సేవలందించారు. ఈయన 1904, నవంబరు 3వ తేదీన రాజమండ్రిలో జన్మించారు . వీరి తండ్రి సూర్యనారాయణ పడవల హెడ్‌గుమాస్తాగా పనిచేసేవారు . తల్లి లక్ష్మీనరసమ్మ. వీరు గాంధీ స్ఫూర్తితో కళాశాల విద్యకు స్వస్తిచెప్పి, జాతీయ ఉద్యమంలో కీలకపాత్ర వహించారు . 1922 నుండి రాజమండ్రి పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు . వీరు బులుసు సాంబమూర్తి, బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంల అనుచరునిగా పనిచేశారు . మద్దూరి అన్నపూర్ణయ్యను ఈయన గురువుగా భావించారు . మద్దూరి అన్నపూర్ణయ్య సంపాదకత్వం వహించిన కాంగ్రెస్ పత్రికకు సహాయకుడిగా పనిచేశారు . అన్నపూర్ణయ్య జైలులో ఉన్నప్పుడు ఈయనే కాంగ్రెస్ పత్రికకు సంపాదకునిగా వ్యవహరించారు . వీరు కాంగ్రెస్ పత్రికతో పాటు వేదిక, గోదావరి పత్రికలకు సంపాదకత్వం వహించారు . ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రికలలో అనేక వ్యాసాలు వ్రాశారు . కృష్ణాపత్రికలో విదురుడు అనే కలం పేరుతో వారం వారం అనే శీర్షికను నిర్వహించారు . వీరు అనేక సార్లు జైలుశిక్షను అనుభవించారు. 1921లో సహాయనిరాకరణోద్యమ సమయంలో ఆరునెలలు, 1930లో ఉప్పు సత్యాగ్రహం సాగినప్పుడు రెండున్నర సంవత్సరాలు జైలుశిక్షను అనుభవించారు .

మాక్సిం గోర్కీ మదర్ ను అమ్మగా అనువదించారు. సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డు పొందిన తొలి తెలుగు రచయిత . జవహర్ లాల్ నెహ్రూ రచించిన ' డిస్కవరీ ఆఫ్ ఇండియా ' ను 'భారతదేశం' గా అనువదించారు. గొప్పోళ్ళన్యాయం కథల సంపుటిని రచించారు. ఈయనకు 1984లో అమరజీవి పులుపుల వెంకట శివయ్య సాహితీ సత్కారం లభించింది. . 1938-41 మధ్యకాలంలో రాజమండ్రి మునిసిపల్ చైర్మన్ గా పనిచేసారు . 1946-1952 కాలంలో రాజమండ్రి నియోజకవర్గ శాసనసభ్యుడు గా పనిచేసారు. 1946-1947 మధ్యకాలంలో టంగుటూరి ప్రకాశం మంత్రివర్గంలో పార్లమెంటరీ సెక్రెటరీ పనిచేసారు. గాంధీ కలెక్టెడ్ వర్క్స్ కమిటీ కార్యదర్శిగా ఉన్నారు. రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల సంఘం అధ్యక్షులుగా పనిచేసారు. భారత స్వాతంత్ర్య సమరయోధుల సమితి ఉపాధ్యక్షులుగా వ్యవహరించారు. శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాల స్థాపక అధ్యక్షులుగా ఉన్నారు. కందుకూరి వీరేశలింగం ఆస్తిక డిగ్రీ కళాశాల అధ్యక్షులుగా పనిచేసారు. వీరు 1986, జనవరి 3న తన 83వ యేట మరణించాడు.

డా.జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

## దివ్యాంగుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం : వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగుల సమస్యలన్నింటినీ జనసేన టిడిపి ప్రభుత్వం రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని జనసేన నాయకుడు వంశీకృష్ణ శ్రీనివాస్, దివ్యాంగులు అందరికీ నూతన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మాటలు అన్నారు రానున్న రోజుల్లో దివ్యాంగుల యొక్క పెన్షన్ పెంచుతామని పరిష్కారం కానీ

సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని బ్యాక్లాగ్ పోస్టు అన్ని భర్తీ చేస్తావని బీచ్ కారిడార్ నిర్మిస్తామని ఈ సందర్భంగా దివ్యాంగులు నూతన సంవత్సర వేడుకలు ఏర్పాటు చేసిన సందర్భంగా వంశీకృష్ణ ఈ విధంగా తెలియజేశారు అనంతరం దివ్యాంగులు 2024 క్యాలెండర్ విడుదల చేసినారు. ఈ కార్యక్రమంలో డిసబబుల్స్ రైట్స్ ఫారం అధ్యక్షుడు ఎం సురేష్ మీనస్, గణేష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్‌దారులను మోసం చేసిన జగన్ ప్రభుత్వం :టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ కొణతాల

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాట తప్పను, మడమ తిప్పను అంటూ ప్రజలను మోసం చేసి అధికారం చేజిక్కించుకున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నాక మాట తప్పేరని, విశ్వసనీయత కోల్పోయారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విమర్శించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 200 రూపాయలు పెన్షన్ ఇచ్చిన దాన్ని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 2000 రూపాయలు పెన్షన్‌గా ఇచ్చారని, జగన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు 3000 రూపాయలు పెన్షన్ ఇస్తామని చెప్పి బడుగు బలహీన వర్గాల ద్వారా ఓట్లు దండుకొని, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తామే రెండు వేల రూపాయలు ఇచ్చామని పత్రికల్లో ప్రకటనలు వేయించుకొని తరువాత పెంచుకుంటూ పోతామని 250 రూపాయలు పెంచి ప్రతి నెల



750 రూపాయలు చొప్పున ప్రతి లబ్ధిదారుడికి 30 వేల రూపాయలు ఎగ్గొట్టారని వెంకటరావు మండిపడ్డారు.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి, వృద్ధులకు, వితంతువులైన, అభాగ్యులకు పలు కారణాలతో ఒంటరి మహిళలుగా కుటుంబ సంరక్షణ పొందలేని వారికి, విభిన్న ప్రతిభా వంతులకు, పలు దీర్ఘకాలిక వ్యాధులకు గురైన వారికి నేటి వరకు సరియైన చట్టాల రక్షణలు లేకపోవడం బాధాకరమని, వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఎన్టీ రామారావు కొనసాగించిన పెన్షన్ పథకాలలో పైన తెలిపిన విషయాలన్నీ పరిగణలోనికి తీసుకొని చంద్రబాబు నాయుడు అర్హత కలిగిన అందరికీ 54.25 లక్షల మందికి పెన్షన్ ఇవ్వడం జరిగిందని, కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక కుంటి సాకులతో నిబంధనలను పెట్టి అన్యాయంగా పెన్షన్లను తొలగించారని, తమ మానస పుత్రికగా చెప్పుకుంటున్న వాలంటీర్ల కుటుంబాలకు, పదివేల రూపాయలు జీతాలు ఇచ్చే కాంట్రాక్ట్ ఉద్యోగులకు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, సంక్షేమ పథకాలకు అనర్హులుగా చేసి వారి జీవితాలతో చెలగాటమాడారని, వెంకటరావు అన్నారు. సమాజంలో సంపద సృష్టికర్తలైన కార్మికులు, ప్రజలకు తిండి పెట్టే రైతులు లేకుండా మానవ అభివృద్ధిని ఊహించలేమని, వీరితో పాటు పశుపోషకులు, జీవాల పెంపకందారులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, ట్రాన్స్పోర్ట్ కార్మికులు, ఆటో డ్రైవర్లు, చేనేత, గీత, మత్స్య, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మేదరి ఇలాంటి చేతృత్తులు వారికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా సబ్సిడీలతో కూడిన రుణాలు ఇచ్చి ఆదుకునే వారిమని, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వంలో వీరందరికీ మొండి చేయి చూపారని, బడ్జెట్లో నిధులు కేటాయించి దారి మళ్లించి బడుగు బలహీన వర్గాల వారికి తీరని అన్యాయం చేసి వారి పొట్ట కొట్టారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. వాస్తవ పరిస్థితులను ప్రజలు అర్థం చేసుకున్నారని వైసీపీని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని, వైసీపీ దుకాణం సర్దుకోవాల్సిందేనని టాటా బై బై చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వెంకటరావు అన్నారు.

## అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు మర్చిపోయారా సీఎం - అంగన్వాడీలు



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లిలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె ఇరవై రెండు రోజులు పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా నక్కపల్లిలో సమ్మె జరుగుతున్న టెంట్ వద్దకు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు జీ.సత్యనారాయణ హాజరై న్యాయం జరిగే వరకూ సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమ్మెకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీలు ఇచ్చిన నేటి ముఖ్యమంత్రి అధికారం వచ్చాక హామీలు అమలు చేయకుండా మోసం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే ముఖ్యమంత్రి స్పందించి వెంటనే అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, యూనియన్ నాయకులు ఎం.దుర్గారాణి, బి.సుబ్బలక్ష్మి, కవిత, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 25వ వార్డులో నూతన సంవత్సర బాల యేసు బారసాల కార్యక్రమం ఘనంగా నిర్వహణ



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): క్రిస్టమస్ పండుగ సందర్భంగా వార్డు ఆడపడుచులకు తన సొంత ఖర్చులతో సమకూర్చిన చీరలను ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, నాయకుల చేతులు మీదుగా పంపిణీ చేసారు పార్వతీపురం పురపాలక సంఘం 25వ వార్డు స్థానిక కౌన్సిలర్ నిమ్మకాయల సుధీర్ కుమార్. ఆయన ఆధ్వర్యంలో వార్డు పెద్దలు, ప్రజల సమక్షంలో నిర్వహించిన నూతన సంవత్సర మరియు బాల యేసు బారసాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకప్పటి 25వ వార్డుకు ప్రస్తుత వార్డుకు ఎంతో మార్పు వచ్చింది అని, అది అంతా కూడా మన సీఎం వైయస్ జగన్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధికి తార్కాణంగా మన వార్డు నిలుస్తుంది అని, భవిష్యత్‌లో మన వార్డు ఈ పట్టణానికి ఒక ఆదర్శవంతంగా నిలవాలి అని, అందుకు మన వారు అందరూ కూడా సమిష్టిగా ఉండాలి అని అన్నారు. మన వార్డుకు పిలవగానే ఇంత మంది ప్రజా ప్రతినిధులు, నాయకులు వచ్చారు అంటే మనపై వారికి ఉన్న మంచి అభిప్రాయానికి నిదర్శనం అని, ఇదే విధంగా మన వార్డును, ప్రాంతాన్ని భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసుకుందాము అని పిలుపు ఇచ్చారు. అనంతర క్రిస్టమస్ పండుగ సందర్భంగా వార్డులో గల ఆడపడుచులకు తన సొంత ఖర్చులతో సమకూర్చిన చీరలను ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతర ఎమ్మెల్యే అందరితో కలిసి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీస్వరి, వైసీపీ సీనియర్ నాయకులు డా॥ రామ్మోహనరావు, వివిధ వార్డుల ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### విశాఖలో బాలికపై గ్యాంగ్ రేప్
### రాష్ట్రంలో భయానక పరిస్థితులకు అద్దం పడుతోంది: నారా లోకేశ్

విశాఖలో ఓ దళిత బాలికపై 10 మంది అఘాయిత్యానికి పాల్పడడం రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు కలిగిస్తోంది. మొదట ఆమెపై ప్రియుడు అత్యాచారం చేయగా, ఆ తర్వాత అతడి స్నేహితుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అనంతరం, మరో ఎనిమిది మంది ఆమెను హెూటల్ గదిలో నిర్బంధించి రెండ్రోజుల పాటు అత్యాచారం చేశారు. వారి నుంచి తప్పించుకున్న బాలిక ఈ ఘోరాన్ని తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ ఘటనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. పాపాల పాలకులు ప్రశాంతమైన విశాఖ పాలిట శాపంలా మారారని విమర్శించారు. రాజధాని చేస్తామని విశాఖ నగరాన్ని నేరాలు, ఘోరాలకు అడ్డాగా మార్చేశారని మండిపడ్డారు.

విశాఖలో బాలికపై గ్యాంగ్ రేప్ జరగడం రాష్ట్రంలో భయానక పరిస్థితులకు అద్దంపడుతోందని పేర్కొన్నారు. సీఎం ఇంటి పక్కనే యువతిపై సామూహిక అత్యాచారం జరిగితే నేటి వరకు నిందితుడ్ని పట్టుకోలేదని లోకేశ్ తెలిపారు.

"టీడీపీ పాలనలో విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రమోట్ చేశాం. కానీ వైసీపీ విశాఖను అఘాయిత్యాలకు రాజధానిగా మార్చేసింది. రాక్షస పాలనలో రక్షణలేని బాలికలు, మహిళలకు మీ కుటుంబ సభ్యుడిగా నాదో వినతి. మూడు నెలల పాటు జాగ్రత్తగా ఉండండి. నేరగాళ్ల రాజ్యం అంతమవుతుంది. ప్రజా ప్రభుత్వం వస్తుంది. మీ రక్షణ బాధ్యత తీసుకుంటుంది" అంటూ లోకేశ్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ దుర్గమ్మ నవపీఠాల హారతి పూజ

### దుర్గమ్మను దర్శించుకున్న దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గవరపాలెం ఇండోర్ స్టేడియం వద్ద శ్రీ దుర్గమ్మ నవపీఠాల హారతి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు దుర్గమ్మ నవపీఠాల హారతి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి విచ్చేసిన రత్నాకర్, అచ్యుత దంపతులకు పూజా కార్యక్రమం నిర్వాహకులు, ఎస్‌డీ గ్రూప్ అధినేత గురు భవాని కాండ్రేగుల శ్రీరామ్, సంతోషికుమారి దంపతులు సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం దాడి రత్నాకర్, అచ్యుత దంపతులను సత్కరించి అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆధ్యాత్మిక వసుదైవకమ్ అనే ఆధ్యాత్మిక పుస్తకాన్ని దాడి రత్నాకర్ చేతులమీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో కనీవిని ఎరుగని రీతిలో ఇటువంటి పూజా కార్యక్రమం కాండ్రేగుల శ్రీరామ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే నేటి తరం వారికి ఆధ్యాత్మిక అంటే ఏమిటో పూర్తిగా తెలియని పరిస్థితులున్నాయని, ఈ తరుణంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రతీఒక్కరూ ప్రోత్సహిస్తూ తోడ్పాటునందించాల్సిన అవసరం ఉందన్నారు. 18 ఏళ్లపాటు నిరంతరాయంగా దుర్గమ్మ మాలధారణ చేసి ఎన్నో దైవ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న కాండ్రేగుల శ్రీరామ్ కు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

గురుభవాని మద్దాల శ్రీను ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం జరిగింది. అమ్మవారిని దర్శించుకున్న వారిలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, డాక్టర్ విష్ణుమూర్తి జీవీఎంసీ కార్పొరేటర్లు కొణతాల నీలిమా భాస్కర్, పీలా లక్ష్మిసౌజన్య, నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, అనకాపల్లి హరేకృష్ణ సత్సంగా మందిర నిర్వాహకులుదుర్లభ కృష్ణ ప్రేమదాస్, కె.సుబ్బు, కె. వెంకట, బి.వర, వి.మహేష్, ఎం.గోపి, బి.ఆది, ఎం.సుబ్బు, పి.యుగంధర్, కె.సాంబ, బి.గంగాధర్, డి కుమార్, కె.శంకర్రావు, ఎం.నగేష్, శ్రీ గంగ పరదేశమ్మ ఆశ్రమం భక్తులు, ఉన్నారు.

## కాంగ్రెస్పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గా మేడేటి శంకర్

### జిల్లా కాంగ్రెస్ పార్టీలో నక్కపల్లి లో పలువురికి చోటు



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏఐసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మంగళవారం ప్రకటించారు. ఈ ప్రకటించిన జాబితాలో నక్కపల్లి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు పదవులు లభించాయి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా నక్కపల్లి కి చెందిన మేడేటి శంకర్ తోపాటు గొడిచర్ల గ్రామానికి చెందిన ఎన్ ఎస్ వి సత్యనారాయణ లను నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులు అందాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా తనపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర పార్టీ ఇంచార్జ్ రాకెట్ రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, పీసీసీ కార్యదర్శి జగతా శ్రీనివాసరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల సుబ్బన్న, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు లతోపాటు పలువురుకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లాలో అభివృద్ధిపరిచేందుకు గడపగడపకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మేడేటి శంకర్ చెప్పారు. నక్కపల్లి మండలం కాగిత గ్రామానికి చెందిన గుమ్మెళ్ల గోవిందను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మండల ప్రెసిడెంట్ గ ప్రగడ చక్రరావు నియమించారు. వీరి నియామకం పట్ల నక్కపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజారోగ్య వృద్దే ప్రభుత్వ ఆశయం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రజల ఆరోగ్యం వృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ఆశయమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జియ్యమ్మ వలస మండలం బి.జే.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళ వారం ప్రారంభించారు. శిబిరం లోని రోగులకు అందిస్తున్న వివిధ విభాగాల వైద్య సేవలను డి ఎమ్ అండ్ హెచ్ ఓ డా, బి.జగన్నాధం ను అడిగి తెలుసుకున్నారు.వైద్యం అందిస్తున్న తీరు, పరీక్షలను పరిశీలించారు. తొలి విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆరోగ్య సమస్యలకు అందించిన వైద్య సేవలపై పేషెంట్ ల వద్ద ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్రింద మెరుగైన వైద్యం అందించి ఆరోగ్య ఆంధ్రా దిశగా ప్రభుత్వం అడుగులు వెస్తుందన్నారు. వివిధ విభాగాల నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందిస్తారని అన్నారు. రెండో దశలో కూడా ఆరోగ్య కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు ఇంటింటికి సందర్శించి దీర్ఘకాలిక రోగులు, గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులు, చిన్నారుల సంరక్షణ అంశాలపై దృష్టి పెడతారన్నారు. అవసరమైన పరిస్థితుల్లో వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఉచితంగా చికిత్స కోసం పంపిస్తారని వెల్లడించారు. రోగుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఆరోగ్య సమస్యలకు ఇచ్చే మందులను పరిశీలించారు. వైఎస్ఆర్ కంటి వెలుగు క్రింద నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను వైద్యులకు అడిగితెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు, విద్యార్థిని, విద్యార్థులకు వడ్డించిన ఆహార పదార్థాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.శ్రీనివాస రావు, రీ సర్వే ఉప తాసిల్దార్ శివ జగన్మోహన్, డి ఎమ్ ఓ డా, శ్యామ్ కుమార్, వైద్యులు డా,జగదీశ్వర్ రావు, స్నిగ్ధ, రత్నం, ప్రధానోపాధ్యాయులు రఘు రామ రాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు-అనధికారులు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు పలువురు అధికారులు, అనధికారులు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మిందిలోని మంత్రి అమర్నాథ్ క్యాంపు కార్యాలయానికి వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డెడ ప్రసాద్, కసింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏరువాక సత్య రావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు , అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కొణతాల మురళి, కసింకోట జడ్పిటిసి శ్రీధర్ రాజు, పార్టీ అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య, ఐలా కమిషనర్ జయచంద్ర, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ త్రినాథ్, వైసిపి గాజువాక నియోజకవర్గ ఇన్చార్జి ఉరుకుటి చందు, మలసాల భరత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో వచ్చి మంత్రి అమర్నాథ్కు పుష్పగుచ్చాలని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా మంత్రి అమర్నాథ్ ను కలిసిన వారిలో వివిధ సంఘాల నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో మంత్రి అమర్నాథ్ ను ఆశీర్వదించారు.

## జగన్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి మండల ప్రధాన కార్యదర్శి బీశెట్టి జగన్ జన్మ దిన వేడుకలు శారద నగర్ ఆయన స్వగృహం వద్ద ఘనంగా జరిగాయి. జగన్ గ్యారేజ్ సభ్యుల ఆధ్వర్యంలో విశాఖపట్నం ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ పంచాయతీ పాలవర్గ సభ్యులు అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో.కొత్తూరు పంచాయతీ సర్పంచ్ ఎస్ లక్ష్మి ప్రసన్న,కటారి శేఖర్, యర్ర రాజు, సుబ్రహ్మణ్యం, వారిది గోవింద్, పెద్దాడ రామ్మోహన్, కిల్ల కిషోర్, గొల్లవిల్లి గణేష్, పెద్దపాటి సతీష్, ముల్లు మనోజ్, నామ సన్నీ, సూరంపూడి శ్రీకాంత్, ఎస్ చంటిపాల్గొన్నారు.

## పెదబొండపల్లిలో అగ్నికి అహుతి అయిన వరి చేను కుప్పలను పర్శీలించి రైతు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామానికి చెందిన రొంపిల్లి దాలినాయుడు (లేటు) రొంపిల్లి తవిటినాయుడు రైతు కు చెందిన ఐదు ఎకరాల విస్తీర్ణంలో వేసిన వరి చేను (సుమారు ఐదు లక్షలు రూపాయలు) పంట కుప్పలు నష్ట పోయారు, మొన్న 31వ తేదీన రాత్రి 11గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అంటించడంతో కుప్పలు కాలిపోయాయి. ఈ ప్రమాద ఘటనను తెలుసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించారు. జరిగిన ఘటనకు చింతిస్తూ తప్పక రైతు కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకోవడం జరుగుతుంది అని హామీ ఇస్తూ వారి ముంగిటనే మండల వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసిమంగళవారం సాయంత్రం లోపు ప్రమాదంలో నష్టపోయిన పంట నష్ట అంచనా వేసి ప్రభుత్వానికి అత్యవసరంగా నివేదించాలి అని తదుపరి తాను ఉన్నత అధికారులతో మాట్లాడి భాదిత కుటుంబానికి ఈనెల 10తేదీ లోపలనే ప్రభుత్వ సాయం అందేలా చూడటం జరుగుతుంది అని హామీ ఇవ్వడం జరిగింది. 36అలానే రైతుకు తక్షణ సహాయం కింద తన వంతుగా ఎమ్మెల్యే సొంతంగా సమకూర్చిన ఆర్థిక సహాయం రైతు కుటుంబానికి అందరి సమక్షంలో అందజేసి రైతుకి ధైర్యం చెప్తూ తప్పక ప్రభుత్వం తరపున ఆదుకోవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే హామీ ఇస్తూ రైతును వొదార్చడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల నాయకులు, సర్పంచ్, ఎంపీటీసీ, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు, వినియోగదారుల మండలి ఉపాధ్యక్షులు యాండ్రాపు రాము మాస్టర్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దీపా దాస్ మున్షీకి అభినందనలు తెలిపిన పొన్నం ప్రభాకర్



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్ఛార్జీగా నియమితులైన దీపా దాస్ మున్షీని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి అభినందించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయాన్ని పొన్నం ప్రభాకర్ తన ఎక్స్ ఖాతా ద్వారా తెలిపారు. వీడియోను షేర్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇన్ఛార్జీగా ఉన్న మాణిక్ రావ్ ఠాక్రే స్థానంలో దీపాను హైకమాండ్ నియమించింది. పశ్చిమ బెంగాల్ సీనియర్ నేత ప్రియరంజన్ దాస్ మున్షీ భార్యే దీపా దాస్ మున్షీ. మాణిక్ రావ్ ఠాక్రేను పార్టీ అధిష్ఠానం గోవా, డయ్యూ డామన్ వ్యవహారాల ఇన్ఛార్జీగా నియమించింది.

## సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలి



**విజయనగరం:** కార్డుదాలందరికీ సక్రమంగా రేషన్ సరుకులను ఇంటింటికీ పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. విజయనగరం పట్టణంలోని కణపాక ప్రాంతంలో ఎండియు-6 వాహనం ద్వారా జరుగుతున్న రేషన్ పంపిణీ ప్రక్రియను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం, గోధుమ పిండి, కందిపప్పు పంపిణీని పరిశీలించారు. సరుకుల నాణ్యత, నెలనెలా పంపిణీపై కార్డుదారులను ఆరా తీశారు. ప్రభుత్వం ఇస్తున్న సరుకులు సరిపోతున్నాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని ప్రతీఒక్కరూ వినియోగించాలని సూచించారు. ఎండియు వాహన ఆపరేటర్‌తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినవారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

తనిఖీలో జిల్లా పౌర సరఫరా అధికారి కె.మధుసూదనరావు, డిటిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ దారుల లైఫ్ సర్టిఫికెట్ స్వీకరణకు హెల్ప్ డెస్క్

**విజయనగరం:** పింఛన్ల లైఫ్ సర్టిఫికెట్ స్వీకరణకు జిల్లా ఖజానా కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ప్రారంభించినట్లు ఉప సంచాలకులు ఆర్.ఏ.ఎస్ కుమార్ తెలిపారు. జిల్లాలోని ఖజానా కార్యాలయం పరిధిలో గల పించన్ దారులు జనవరి 1నుండి ఫిబ్రవరి 29 లోగా jeevana druva patralanu అందజేయాలని తెలిపారు. ప్రతి ఉప ఖజానా పరిధి లో కూడా పింఛన్ దారుల సౌకర్యార్థం ఏర్పాటు చేశామన్నారు. కావున పింఛన్ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జిల్లా స్థాయి ఇళ్ల స్థలాల మంజూరు కమిటి ఏర్పాటు



విజయనగరం, జనవరి,2: జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల మంజూరు కోసం జిల్లా స్థాయి కమిటీ ని వేస్తూ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఉత్తర్వులు జారీ చేసారు. జిల్లాలో జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు అయిందని, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ఛైర్ పర్సన్ గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, డీఐపీఆర్వో, ముగ్గురు జర్నలిస్టులు సభ్యులుగా ఈ కమిటీ లో ఉంటారని తెలిపారు. జర్నలిస్టుల విభాగం నుండి (1) అల్లు సూరిబాబు , బ్యూరో చీఫ్, సాక్షి (2) వర్రీ వెంకట జగన్నాధ రావు , స్టాఫ్ రిపోర్టర్, ఎన్ టి వి (3) మత్స మహాలక్ష్మి నాయుడు, స్టాఫ్ రిపోర్టర్ 10 టి వి సభ్యులుగా జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించిందని తెలిపారు. కమిటి వెరిఫికేషన్ చేసిన అనంతరం పూర్తిస్థాయిలో ఇళ్ల స్థలాలకు అర్హులైన జర్నలిస్టుల తుది జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ విలువ ప్రకారం 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించేందుకు ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. వచ్చిన ధరఖాస్తులన్నింటిని జీవోలో పేర్కొన్న నిబంధనల మేరకు జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం జిల్లా స్థాయి కమిటీకి సమర్పించడం జరుగుతుందన్నారు.


రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు 220 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2024 జనవరి 6 తో గడువు ముగుస్తున్నందున, అర్హులైన జర్నలిస్టులందరూ అన్ లైన్ ద్వారా ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. web-site: www.ipr.ap.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు కోరారు. మంగళవారం పట్టణ మెయిన్ రోడ్డు లో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్నసమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఆయన తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరుతున్న న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. ఎందుకంటే పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు రానిపక్షంలో ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. తదనంతరం మానసిక ఇబ్బందులకు గురి అవుతారన్నారు. అలాగే హెచ్ఆర్ పాలసీ అమలు చేయటం, ఉద్యోగ భద్రత కల్పించడం, ప్రతినెల 1వ తేదీకి వేతనాలు చెల్లించడం, వార్షిక బడ్జెట్ ఒకేసారి విడుదల చేయటం వేతనంతో కూడిన మెడికల్ లీవ్ మంజూరు చేయటం తదితర హక్కులను కల్పించాలన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా స్వేచ్ఛగా బతికే హక్కులు ప్రసాదించాలని కోరారు. సమ్మె నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు చట్ట పరిధిలో తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. చట్టపరిధి దాటితే చట్టం శిక్షించే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి చట్ట పరిధిలో నిరసన తెలియజేయాలన్నారు. అవసరమైతే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకునేందుకు న్యాయ స్థానాలను ఆశ్రయించాలన్నారు. న్యాయపరమైన, చట్టపరిధిలో చేస్తున్న నిరసన కార్యక్రమానికి తమ మద్దతు ఉంటుందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా సుందరపు ఈశ్వరరావు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీగా యలమంచిలి నియోజకవర్గానికి చెందిన సుందరపు ఈశ్వరరావును నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు మంగళవారం నాడు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న సుందరపు ఈశ్వరరావు ప్రస్తుతం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి తాను అప్పట్లో పార్టీలోకి చేరానని,పార్టీ తనను సమర్థుడిగా గుర్తించి జిల్లా జనరల్ సెక్రెటరీగా పార్టీకి సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావుకి, అలాగే ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో గల అన్ని నియోజకవర్గాలలో, మండలాలలో, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.కార్యకర్తలను మరింత ఉత్సాహ పరుస్తూ పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలలో అధికారంలోకి వచ్చినందున ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రజలు మరలా కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నందున తన పరిధిలో గల గ్రామాలలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా శ్రమిస్తానన్నారు. సుందరపు ఈశ్వరావును పలువురు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు.

## రాజాధిరాజ వాహనం పై తిరువీధి సేవ



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా మంగళవారం ఉదయం రాజాధిరాజ వాహనంపై స్వామివారి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు.

ఆలయంలో ఉదయం నిత్య కార్యక్రమాలు పూర్తి చేసిన తరువాత శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారిని రాజాధిరాజ వాహనంపైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింపజేసి గ్రామంలో తిరువీధి సేవ నిర్వహించారు.

అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలో తిరుప్పావై వ్రతంలో భాగంగా ఉన్న మదగలిత్తన్ ఓడాద తోళ్వలైయ్యిన్ 18వ పాశురంతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరకూ ప్రసాద వినియోగం జరిగింది.

సాయంత్రం నిత్య కార్యక్రమములు యధావిధిగా నిర్వహించిన తర్వాత అధ్యయన ఉత్సవములలో పరమపదానికి చేరుకున్న నమ్మాళ్వార్ వారిని తిరిగి భూలోకానికి తీసుకుని రావడంలో భాగంగా శ్రీవైష్ణవ స్వాములచే నమ్మాళ్వార్ రామానుజుల వారిని పల్లకీలో అధిష్టింపచేసి అధ్యాపక స్వామి తిరువాయ్ మొజి నూశ్చందాది పాశురాలు విన్నపం చేస్తుండగా ఆలయ ప్రాకార సేవ నిర్వహించారు. అనంతరం నిత్య సేవాకాలం, విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి భక్తులందరకూ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పీతల వాసు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన విశాఖ సౌత్ మండలపార్టీ అద్యక్షులు. పీతల వాసు మాట్లాడుతు నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ప్రజల ఆశీస్సులతో అత్యధిక మెజార్టీతో వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మరల ఈ 2024లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వస్తారని అలాగే దక్షిణ నియోజకవర్గ అభివద్ధికి పూల బాటలు వేస్తూ నిత్యం ప్రజా సేవలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, కష్టం అంటే ఆపదలో ఆపద్భాదవుడుల నిలుస్తూ నియోజకవర్గంలో ప్రజలుకు అందుబాటులో ఉంటూన్న ఎమ్మెల్యే వాసుపల్లి 3వ సారి ఎమ్మెల్యే అయ్యి మినిస్టర్ అవుతారని అన్నారు.

శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వాసుతో పాటు పార్టీ సీనియర్ నాయకులు బుల్లెట్ రవి, కోరాడ సురేష్, బెవర మహేష్, అడపా శివ, ఆర్‌కే బీచ్ వర్తక సంఘం అధ్యక్షుడు చిడం రమణ, తమ్మినేని శ్రీనివాస్, యలమంచిలి సంతోష్,కనకల రాజు, మజ్జి అప్పలరాజు, సింహబట్ల మూర్తి, ఆకుల శ్యామ్,శివ, పాల్గొన్నారు.

## డి ఐ ఈ ఓ డి కి నూతన శుభాకాంక్షలు తెలిపిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నూతన సంవత్సర సందర్భంగా డిఐఈఓ డి. మంజుల వీణ కు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్లు, అధ్యాపకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.రామారావు, వై. నాగేశ్వరరావు, రాజశేఖర్ ,మరియు అధ్యాపకులు రాజు, రవికుమార్, తాతబాబు, శ్రీనివాసరావు ,శాంతి ,సుకన్య, ధనలక్ష్మి ,సత్య నారాయణ ,లక్ష్మణరావు, శ్రీధర్, రామకృష్ణ, కైలాష్ ,రవికాంత్, శ్యామలరావు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏటికొప్పాకలో రెండో దశ ఆరోగ్య సురక్ష ప్రారంభించిన ఎమ్మెల్యే



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం నాడు రెండో దశ ఆరోగ్య సురక్షను నియోజకవర్గ శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు(కన్నబాబు) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి మరింత అత్యున్నతంగా ఆలోచించి రాష్ట్రంలోని ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఏదో ఒక్కసారి కార్యక్రమాన్ని నిర్వహించి చేతులు దులుపుకోకుండా మరింతమంది పేద ప్రజలు తమ ఆరోగ్య సమస్యలకు అత్యున్నత వైద్యం పొందేందుకు మరలా రెండో దశ ఆరోగ్య సురక్షను ప్రారంభించారన్నారు.వైద్య పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితమని తెలిపారు. మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరారుఅనంతరం ఆరోగ్య సురక్ష కిట్ లను వైద్య పరీక్షలు చేసుకున్న వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్.రాణిఅమ్మాజీ,ఎంపిడిఓ అప్పలనాయుడు, ఎంపీపీ బోదెపు గోవింద్,జెడ్పిటిసీ సేనాపతి సంధ్యారాణి రాము, ఏ.ఎమ్.సి.చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర, వైద్యాధికారులు, మండల రూరల్ వైసీపీ కన్వీనర్ కొల్లి త్రినాథ్,ఇతర ప్రజాప్రతినిధులు,వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.



# నేటినుంచి కొత్త పింఛన్ల పంపిణీ

**విజయనగరం:** అవ్వాతాతలు, ఏ తోడూ లేని వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, దివ్యాంగులకు అండగా నిలబడ్డారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. అట్టడుగు వర్గాలకు సామాజిక భద్రతను, సాంఘిక గౌరవాన్ని కల్పించే వైఎస్ఆర్ పింఛన్ కానుక పథకంలో భాగంగా, పేద ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడు రకాల సామాజిక పింఛన్లను రూ.3వేలకు పెంచుతూ ఇటీవలే ఆదేశాలను జారీ చేశారు. ఈ పెరిగిన పింఛన్లు, కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జిల్లాలో బుధవారం నుంచి ప్రారంభం కానుంది.

**గణనీయంగా పెరిగిన పింఛన్ల సంఖ్య**

ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, వారి కుటుంబాలకు అండగా నిలుస్తానన్న మాట నిలబెట్టుకున్నారు ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి. రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల కుటుంబాల్లో వెలుగులు పండించారు. నవరత్నాలు పథకం ద్వారా సామాన్యుల ముఖాల్లో చిరునవ్వులు నింపారు. ఇచ్చిన హామీకి కట్టుబడి క్రమం తప్పకుండా అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయడమే కాకుండా, పింఛన్ మొత్తాన్ని దశలవారీగా రూ.3వేలకు చేర్చి తన మాట నిలబెట్టుకున్నారు. తాజా పెంపుతో జిల్లాలో పింఛన్ల సంఖ్య 2,85,675 కి చేరింది. పింఛన్ల కోసం నెలకు సుమారు రూ.83.54 కోట్లను వెచ్చించారు. డిసెంబరు వరకు పింఛన్ల సంఖ్య జిల్లాలో 2,82,748 ఉండేది. వీటికోసం నెలకు సుమారుగా రూ.76.95 కోట్లను వెచ్చించేవారు. కొత్తగా మరో 3,709 పింఛన్లు మంజూరయ్యాయి. వాస్తవానికి 2019 మే నాటికి జిల్లాలో పింఛన్ల సంఖ్య 2,27,861 ఉండేది. వీటికోసం నెలకు సుమారుగా రూ.53.46 కోట్లను ఖర్చు చేసేవారు. అప్పుడు నెలకు రూ.2వేలు చొప్పున పింఛన్ ఇచ్చేవారు.



రూ.3వేలకు చేరిన పింఛన్

రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన మరుసటి నెల నుంచే పింఛన్ మొత్తం రూ.250 పెరిగింది. అప్పటినుంచి ఏటా రూ.250 చొప్పున పెంచుకుంటూ ఈ నాలుగేళ్లలో పింఛన్‌ను రూ.3వేలకు చేరింది. అలాగే పింఛన్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అర్హతే ప్రామాణికంగా 2020 జనవరి నుంచి 2021 జులై మధ్య 44,735, 2022 జనవరిలో 7,093, 2023 జనవరిలో 19,924 కొత్త పింఛన్లు మంజూరు కాగా, 2024 జనవరిలో 3,709 పెరిగాయి. ఈ నాలుగేళ్లలో జిల్లాలో పింఛన్ల సంఖ్య 75,461 పెరిగి, మొత్తం పింఛన్ల సంఖ్య 2,85,675కు చేరుకుంది. మొత్తం పింఛన్ల కోసం నెలకు సుమారు రూ.83.54 కోట్లు చెల్లించనున్నారు. ఈ జనవరి నుంచి అదనంగా నెలకు సుమారు కోటి,11 లక్షలు వెచ్చిస్తున్నారు.

**1వ తేదీనే ఠంఛన్‌గా పింఛన్**

ఒకప్పుడు పింఛన్ అందుకోవడం కోసం నెలనెలా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పడరాని పాట్లు పడేవారు. గ్రామాల్లో ఎక్కడో ఒకచోట పింఛన్ల పంపిణీ జరిగేది. పింఛన్ ఎప్పుడిస్తారో, ఎక్కడిస్తారో తెలిసేది కాదు. వృద్ధులు, వికలాంగులు పింఛన్ కోసం క్యూల్లో నిలబడలేక నానా అవస్థలూ పడేవారు. పైగా పింఛన్ అందుకోగానే వందో రెండొందలో లంచంగా ఇవ్వాల్సి వచ్చేది. ఈ కష్టాలకు పరిష్కారంగా ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి, ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటికే చేర్చారు. వలంటీర్ల ద్వారా ప్రతీ నెలా 1వ తేదీనే ఇంటివద్దకే ఠంఛన్‌గా పింఛన్ పంపిస్తూ, వారి కష్టాలను తొలగించారు. జబ్బుపడ్డ వారికి ఆసుపత్రులకు పింఛన్ పంపించి ఆపత్కాలంలో సైతం ఆదుకుంటున్నారు.

**నేటినుంచి పింఛన్ల పంపిణీ - ఎ.కల్యాణచక్రవర్తి, డిఆర్‌డిఏ పిడి**

జనవరి 3 నుంచీ పెరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జిల్లాలో ప్రారంభం అవుతుంది. ముందుగా పింఛన్ల పెంపు కార్యక్రమాన్ని కాకినాడలో ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రత్యక్ష ప్రసారం చేస్తాం. అనంతరం జిల్లాలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. అలాగే బొబ్బిలి అర్బన్, కొత్తవలస, సంతకవిటి, వేపాడ మండలాల్లో కూడా బుధవారం నాడే కొత్త పింఛన్లను పంపిణీని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారు.

**వైఎస్ఆర్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమాలు :**

3.1.24 : బొబ్బిలి అర్బన్, కొత్తవలస, సంతకవిటి, వేపాడ, విజయనగరం.

4.1.24 : భోగాపురం, డెంకాడ, గజపతినగరం, జామి, ఎల్.కోట, మెరకముడిదాం, తెర్లాం, వంగర, విజయనగరం కార్పొరేషన్.

5.1.24 : బాడంగి, చీపురుపల్లి, దత్తిరాజేరు, పూసపాటిరేగ, రేగిడి, ఎస్.కోట.

6.1.24 : బొండపల్లి, గరివిడి, నెల్లిమర్ల, నెల్లిమర్ల అర్బన్, రాజాం, రామభద్రాపురం.

8.1.24 : బొబ్బిలి, గంట్యాడ, గుర్ల, మెంటాడ, రాజాం అర్బన్.

## బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మని రామప్రతిష్టా మహోత్సవానికి ఆహ్మానించిన శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల జనవరి 22వ తేదీ (పుష్య శుద్ధ ద్వాదశి) నాడు అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా జరిగే రామ ప్రతిష్ఠ మహోత్సవానికి "శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర" ట్రస్టు వారు అవధాన సరస్వతీ పీఠాధిపతి, బృహత్ ద్వి సహస్రావధాని, బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగురువుగారిని ఆ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని గురువుగారు శ్రీరామానుగ్రహంగా అభివర్ణించారు. తీర్థక్షేత్ర ట్రస్టు వారి ఆహ్వానాన్ని ట్రస్టువారి పక్షాన అందజేస్తున్న శ్రీ బి.ఎస్.శర్మ.






## ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి అమర్నాథ్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామం తగరంపూడి పిహెచ్ సి పరిధిలో మంగళవారం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభించారు. అనంతరం అక్కడున్న వైద్య సిబ్బందితో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ శిబిరానికి వచ్చే రోగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే శిబిరంలో అందుబాటులో ఉన్న మందుల గురించి కూడా వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కాగా అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారన్న విషయాన్ని సంబంధిత అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవారికి పూర్తిస్థాయిలో వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ఇందులో అవసరమైతే నిపుణులైన డాక్టర్లతో కూడా వైద్య పరీక్షలు చేయించడమే కాకుండా, ఉచితంగా మందులు అందించే సౌకర్యం కల్పిస్తున్నారని చెప్పారు. ఈ వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అమర్నాథ్ సూచించారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, ఆంధ్రప్రదేశ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676